

నేడు జిల్లాలోకి యువగళం

- డి.రంగాపురం వద్ద ప్యాపిలి మండలంలోకి - ఉమ్మడి జిల్లాలో 35 రోజులు సాగే అవకాశం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గురువారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోకి ప్రవేశించనుంది. ప్యాపిలి మండలం డి.రంగాపురం వద్ద ఈ యాత్ర జిల్లాలోకి చేరుకోనుంది. ఉమ్మడి జిల్లాలో 35 రోజు ఈ యాత్ర సాగే అవకాశం ఉంది...

చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో సాగి టిడిపి శ్రేణుల్లో జోష్ నింపిన నారా లోకేష్ యువగళం పాదయాత్ర సోమవారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోకి ప్రవేశించనుంది. అనంతపురం జిల్లా రాయలచెరువు నుంచి ప్యాపిలి మండలం డి.రంగాపురం వద్ద నంద్యాల జిల్లాలోకి ప్రవేశించనుంది. జిల్లా టిడిపి నాయకులు లోకేష్‌కు ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. అక్కడి నుంచి నల్లమేకల పల్లి, రాంపురం, జక్కసాని కుంట్ల, పీఆర్ పల్లి, గుడిపాడు, మాందొడ్డి, హెచ్ ఆర్ పల్లి మీదుగా ప్యాపిలి చేరుకుంటుంది. అనంతరం కలచట్ల, ఎస్. రంగాపురం మీదుగా తుగ్గలి మండలం శభాష్ పురం వద్ద పత్తికొండ నియోజకవర్గంలో అడుగు పెడతారు. రామలింగాయపల్లి క్రాస్, రాంపల్లి, ఆర్ఎస్ పెండేకల్లు, మారెల్ల, నల్లగుంట్ల మీదుగా ఎన్‌కె కొట్టాల వద్ద ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలంలోకి చేరుకుంటారు. అక్కడి నుంచి గుండ్లకొండ, గుడిమిరాళ్ల, బైరవాన్ కుంట, పలదొడ్డి, కె.వెంకటాపురం, గద్దెరాళ్ల మీదుగా మండలం కేంద్రం దేవనకొండకు చేరుకుంటారు. అక్కడి నుంచి అలారుదిన్నె బ్రిడ్జి, పుప్పాలదొడ్డి, కైరుప్పల, కారుమంచి, ములుగుండం మీదుగా ఆదోని నియోజకవర్గంలోని పెద్దపెండేకల్లుకు వస్తారు. ఆ నియోజకవర్గంలో ఆరేకల్లు, ఎస్.నాగులాపురం, కపటి మీదుగా పెద్దకడుబూరు మండలం రంగాపురం వద్ద మంత్రాలయం నియోజకవ ర్గంలో అడుగు పెడతారు. మంత్రాలయం నియోజకవర్గంలో పెద్దకడబూరు మండలం తరువాత నందవరం మండలం బాపురం వద్ద ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అడుగుపెడతారు. హాలహారా ధర్మాపురం, ముగతి క్రాస్ నుంచి ఎమ్మిగనూరు పట్టణం చేరుకుంటారు. అక్కడి నుంచి గోనెగండ్ల మండలం మీదుగా కోడుమూరు నియోజకవర్గంలోకి చేరుకొని గూడూరు, కర్నూలు రూరల్, కల్లూరు మండలాల్లో పాదయాత్ర సాగిస్తారు. అనంతరం కర్నూలు నగరంలో లోకేష్ పాదయాత్ర సాగిస్తారు. అక్కడితో కర్నూలు జిల్లాలో పాదయాత్ర ముగుస్తుంది.



ప్యాపిలిలో ఏర్పాటు చేసిన స్వాగత బ్యానర్లు

నంద్యాల జిల్లాలో..

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవ ర్గంలో నందికొట్కూరు, జూపాడుబంగ్లా, పాములపాడు మీదుగా ఆత్మకూరు నియోజకవర్గానికి చేరుకుంటారు. అక్కడి నుంచి వెలుగోడు, బండి ఆత్మకూరు మీదుగా నంద్యాల చేరుకునే అవకాశం ఉంది. అలా కాకుండా నందికొట్కూరు, గడివేముల మీదుగా బండి ఆత్మకూరు చేరుకొని అక్కడి. నుంచి నంద్యాల చేరుకునే అవకాశం ఉంది. రెండు మార్గాల్లో ఒక దానిని పాదయాత్ర కమిటీ ఓకే చేసే అవకాశం ఉంది. అయితే శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే ఆత్మకూరు పట్టణం మీదుగా పాదయాత్ర సాగించాలని పట్టుబట్టినట్లు సమాచారం. ఆత్మకూరు మీదుగా పాదయాత్రను ఖరారు చేస్తే నందికొట్కూరు. నుంచి జూపాడుబంగ్లా, పాములపాడు మీదుగా శ్రీశైలం నియోజకర్గ కేంద్రమైన ఆత్మకూరు చేరుకుంటారు. అక్కడి నుంచి వెలుగోడు మీదుగా బండిఆత్మకూరు మీదుగా నంద్యాల చేరుకుంటారు. నంద్యాల పట్టణం నుంచి గోస్పాడు మండలం నుంచి బనగానపల్లె నియోజకవర్గంలో అడుగు పెడతారు. బనగానపల్లె, కోవెలకుంట్ల మండలాల మీదుగా దొర్నిపాడు మండలం మీదుగా ఆళ్లగడ్డ నియోజకవర్గానికి చేరుకుంటారు. ఆళ్లగడ్డ, చాగలమర్రి మండలాలు మీదుగా కడప జిల్లాలో అడుగుపెడతారు. ఉమ్మడి జిల్లాల్లో దాదాపు 35 రోజులు లోకేష్ పాదయాత్ర ఉండే అవకాశం ఉంది.

నేడు యాత్ర సాగనుందిలా..

10.00 - నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గంలో ప్రవేశం.
10.10 - డి.రంగాపురంలో స్థానికులతో మాటామంతీ.
11.20 - నల్లమేకలపల్లి గ్రామస్తులతో సమావేశం.
11.50 - రాంపురం క్రాస్ వద్ద స్థానికులతో మాటామంతీ.
12.05 - జక్కసానికుంట్లలో ఎస్సీ సామాజికవర్గీయులతో ముఖాముఖి.
1.05 - జక్కసానికుంట్లలో భోజన విరామం.
3.00 - జక్కసానికుంట్లలో యువతతో ముఖాముఖి.
4.00 - జక్కసానికుంట్ల నుంచి పాదయాత్ర ప్రారంభం.
5.00 - పిఆర్ పల్లి గ్రామస్తులతో మాటామంతీ.
6.40 - గుడిపాడులో విడిదికేంద్రంలో బస.

జర్నలిస్టుల స్థలాల్లో మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలి

- మౌలిక సదుపాయాలు కల్పించి, ఇళ్ల నిర్మాణం చేపట్టాలి
- జగన్నాథ గట్టు జర్నలిస్టు స్థలాలను పరిశీలించిన సిపిఎం బృందం

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

జర్నలిస్టుల స్థలాల్లో అక్రమంగా మట్టిని తరలిస్తున్న మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి డిమాండ్ చేశారు. బుధవారం జగన్నాథ గట్టు ప్రాంతంలోని జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పి.నిర్మల, కెవి.నారాయణ, నగర కార్యదర్శులు రాజశేఖర్, రాముడు, ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చిన్న రామాంజనేయులు, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివకుమార్, నాగేంద్ర పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయి మాట్లాడారు. కర్నూలు నగరంలో జర్నలిస్టుల కోరిక మేరకు 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి జగన్నాథగట్టుపై సర్వే నెంబర్ 478లో 15 ఎకరాల 44 సెంట్ల భూమిని ది కర్నూలు జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కేటాయించారని తెలిపారు. జర్నలిస్టులు అప్పటి మార్కెట్ ధర ప్రకారం రూ.65 లక్షలు ప్రభుత్వానికి చెల్లించారని చెప్పారు. ఆయా స్థలాల్లో అధికారులు ఇప్పటివరకు ఎలాంటి మౌలిక వసతులూ కల్పించలేదన్నారు. అక్కడ విద్యుత్, తాగునీరు, రోడ్లు, డ్రెయినేజీ సౌకర్యం లేకపోవడంతో జర్నలిస్టులు ఇళ్లను నిర్మించుకోలేకపోయారని తెలిపారు. ఇదే అదునుగా భావించిన ఎర్రమట్టి (గ్రావెల్) మాఫియా జగన్నాథ గట్టులో ఎలాంటి అనుమతులూ లేకుండా ఎడాపెడా మట్టి తవ్వకాలు చేస్తున్నారని చెప్పారు. చివరకు జర్నలిస్టులకు కేటాయించిన స్థలాల్లో కూడా భారీగా తవ్వకాలు చేపట్టారని తెలిపారు. రాత్రివేళల్లో ప్రొక్లెయిన్లు పెట్టి తవ్వకాలు చేస్తున్నారని చెప్పారు. 20 అడుగుల మేర గోతులు ఏర్పడి, సుమారు 60 మంది జర్నలిస్టుల ప్లాట్లు రూపురేఖలు మారిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్లు నిర్మించుకునేందుకు వీలుగా లేకుండా పోయాయని, అక్కడ ఇళ్లు కట్టుకోవాలంటే కూడా కట్టుకోలేని పరిస్థితి ఉందని తెలిపారు. నేటికీ జర్నలిస్టులకు కేటాయించిన స్థలాల్లో యథేచ్ఛగా ఎర్రమట్టి తవ్వకాలు జరుగుతూనే ఉ న్నాయన్నారు. దీనిపై జర్నలిస్టులు పలుమార్లు కలెక్టర్, ఎస్పీ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. దాదాపు 1.70 లక్షల క్యూబిక్ మీటర్ల మేర మట్టి తవ్వకాలు అక్రమంగా జరిగినట్లు మైనింగ్ అధికారులు గుర్తించారన్నారు. మట్టి మాఫియా వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.9 కోట్ల మేర నష్టం జరిగిందని, తక్షణ చర్యల కోసం ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు కూడా మైనింగ్ అధికారులు పేర్కొన్నారని తెలిపారు. ఇప్పటివరకు మట్టి తవ్వకాలకు పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదని చెప్పారు. అధికార పార్టీకి చెందిన పాణ్యం, కోడుమూరు ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే ఈ అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. అందుకే అధికారులు ఆ మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. కలెక్టర్, ఎస్పీ స్పందించి జగన్నాథగట్టుపై మట్టి తవ్వకాల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రూ.9 కోట్లను అక్రమార్కుల నుంచి రికవరీ చేయాలని కోరారు. జర్నలిస్టుల స్థలాల్లో అక్రమ తవ్వకాల వల్ల ఏర్పడిన గుంతలను పూడ్చి వేయించి, జిల్లా సర్వేయర్ ద్వారా రీ సర్వే చేయించి హద్దులను ఏర్పాటు చేయించేం దుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు రమేష్, విజయ్ కుమార్, చెన్నయ్య, విజయ్ కరణ్ పాల్గొన్నారు.



జర్నలిస్టుల స్థలాలలో మట్టి తవ్వకాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు, జర్నలిస్టులు



కర్నూలు ఎమ్మెల్యేను కలిసిన బిసి సంఘాల నాయకులు

హఫీజ్‌ఖాన్ కలిసిన బిసి నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

నగరంలోనే రాయల్ ఫంక్షన్ హాలులో కర్నూలు ఎమ్మెల్యే స్వగహంలో బిసి నాయకులు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పూలే సర్కిల్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు గడ్డం రామకృష్ణ, శేషఫని, గోవిందు యాదవ్, వైసిపి నాయకులు రైల్వే ప్రసాద్, ఎస్‌టి షబ్బీర్, పర్వేజ్, తదితరులు పాల్గొన్నారు.

ఇబిసి నేస్తం కింద రూ.12.04 కోట్లు జమ

జిల్లా కలెక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వైఎస్ఆర్ ఈబిసి నేస్తం కింద కర్నూలు జిల్లాలోని 8,028 మంది అగ్రవర్ణ పేద మహిళల లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ.12.04 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. బుధవారం "వైఎస్ఆర్ ఇబిసి నేస్తం" ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ , నగర మేయర్ బివై.రామయ్య, బిసి కార్పొరేషన్ ఇడి నాగేశ్వరరావు, అధికారులు, లబ్ధిదారులైన మహిళలు తదితరులు పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ఇబిసి నేస్తం ద్వారా 45 ఏళ్ల నుంచి 60 ఏళ్లలోపు ఉన్న అగ్రవర్ణాల్లోని పేద మహిళలకు ఏడాదికి 15 వేల ప్రకారం మూడు సంవత్సరాల వరకు రూ.45 వేల ప్రభుత్వం అందించనుందన్నారు. అందులో భాగంగా రెండవ విడత ఆర్థిక సహాయం ద్వారా జిల్లాలో 8,028 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయంగా రూ.12.04కోట్లను రాష్ట్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. వైఎస్ఆర్ ఇబిసి నేస్తం ద్వారా మహిళల ఆర్థిక సాధికారిత, ఆత్మగౌరవాన్ని పెంపొందించుకోవడానికి ఎంతగానో దోహద పడుతుందన్నారు. బిసి కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, సాయినాథ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న జిల్లా కలెక్టర్ సృజన, మేయర్ తదితరులు

మట్టిని తవ్విన కాంట్రాక్టర్లపైచర్యలు తీసుకోవాలి

-స్పందించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం
-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

శకునాల గ్రామంలో దేవాదాయ భూముల్లో అక్రమంగా మట్టితవ్విన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఓర్వకల్లు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై అర్థగంట పాటు శకునాల గ్రామస్తులు హైవే దిగ్బంధనం చేపట్టారు. ఈ సందర్భంగా జి రామకష్ణ మాట్లాడుతూ శకునాల గ్రామ శ్రీ కాశి రామేశ్వర స్వామి ఆలయ భూముల్లో అక్రమంగా మట్టిని తవ్విన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బంధనం చేస్తామని హెచ్చరిక చేశారు. ముందుగా మండల కార్యదర్శి బి నాగన్న అధ్యక్షతన ఓర్వకల్లు ప్రజాసంఘాల కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట హైవే వరకు పెద్ద ఎత్తున కాంట్రాక్టర్ల పైన చర్యలు తీసుకోవాలని వారికి వత్తాసు పలుకుతున్న దేవాదాయ శాఖ అధికారులపై చర్యలు చేపట్టాలని నినాదాలు చేస్తూ జాతీయరహదారిని దిగ్బంధనం చేశారు. జి రామకృష్ణ, పార్టీ మండల నాయకులు జి శ్రీధర్, చంద్రబాబు నాయుడు, షాజహాన్, మధుసూదన్ , చాంద్ బాషా, సుధాకర్, మల్లమ్మ రమాదేవి హాజరయ్యారు. జి.రామకృష్ణ మాట్లాడుతూ శకునాల గ్రామంలోని సర్వే నంబర్ 155. 163.లో 18 ఎకరాల శ్రీ కాశి రామేశ్వర స్వామి దేవాలయ భూములలో అక్రమంగా సోలార్ రోడ్లకు వెంచర్లకు వివిధ రకాల అవసరాలకు 6, 7. అడుగుల లోతుగా మట్టిని తవ్వి రూ. కోట్లు దండుకున్నారని విమర్శించారు. దేవాలయ భూములు ధూప దీప నైవేద్యం కొరకు ఉపయోగిస్తున్న భూములను కొంతమంది స్వాహా చేసేస్తున్నారని, శకునాల గ్రామంలోని కాశీ రామేశ్వర స్వామి దేవాలయం భూమిని లాభార్జన కోసం పూర్తిగా తవ్వేశారని, ఈ విషయంపై అనేకసార్లు మండల , జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అక్రమార్కుల వెనకాల పెద్దల హస్తం ఉందని అధికార పార్టీ ఎమ్మెల్యే అండదండలతో ఇటువంటి అక్రమాలకు పాల్పడడం నిత్య కృత్యమైందని విమర్శించారు. అధికార పార్టీకి చెందిన కాంట్రాక్టర్లు కావడంతో దేవాదాయ శాఖఅధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఆలయ భూముల తవ్వకాలపై సమగ్రమైన విచారణ జరిపి భూములను తవ్వేసిన కాంట్రాక్టర్ల పైన వారికి సహకరించిన దేవాదాయ శాఖ అధికారుల పైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మట్టిని తవ్విన కాంట్రాక్టర్లు శ్రీకాంత్ రెడ్డి, శివానందరెడ్డి, మేఘనాథ్ రెడ్డి, బీరం పుల్లారెడ్డి, కర్నూలు శివారెడ్డిలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో శకునాల నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఓర్వకల్లు ఎస్ఐ మల్లికార్జున, ఉల్లందకొండ ఎస్ఐ నల్లప్ప కలగజేసుకొని తహశీల్దార్‌కు శివప్రసాద్ రెడ్డిని ఫోన్ ద్వారా మాట్లాడి పిలిపించారు. తహశీల్దార్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని నాయకులు అందించారు. తక్షణమే విఆర్ఒ, ఆర్ఐలను , దేవాదాయ భూముల వద్దకు పంపి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరించారు. శకునాల గ్రామస్తులు ధర్మారెడ్డి శివారెడ్డి, శివరాముడు, ప్రజా సంఘాల కార్యకర్తలు మాసుంబాష, మద్దిలేటి, సలాం, రాజు మద్దయ్య పాల్గొన్నారు.



అసాంఘిక కార్యకలాపాలపై

ప్రత్యేక దృష్టి

- నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణకాంత్

ప్రజాశక్తి - కర్నూలు క్రైం

జిల్లాలో మహిళ, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎస్పీ జి.కృష్ణకాంత్ తెలిపారు. బుధవారం ఆయన కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా ఎస్పీకి పోలీసు అధికారులు, ఎఆర్ సిబ్బంది స్వాగతం పలికి గౌరవందనం చేశారు. ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తాను అనంతపురం జిల్లా గుత్తి మండలం ఎస్-ఎస్.పల్లెలో జన్మించినట్లు తెలిపారు. పదో తరగతి వరకు అనంతపురం జిల్లా గుత్తి జిల్లా పరిషత్ పాఠశాలలో చదివినట్లు తెలిపారు. గుంతకల్లులోని శంకరానంద స్వామి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసినట్లు చెప్పారు. అనంతపురం పట్టణంలోని సిఎంఐ కళాశాలలో బీఎస్సీ బయో టెక్నాలజీ చదివినట్లు తెలిపారు. హర్యానాలోని నేషనల్ డైరీ రీసెర్చి ఇనిస్టిట్యూట్‌లో ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ పూర్తి చేశామన్నారు. సివిల్స్ రాసి 2017 బ్యాచి ఐపిఎస్‌కు ఎంపికై ఆంధ్ర కేడర్‌కు వచ్చామని తెలిపారు. ఐపిఎస్ శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత తూర్పు గోదావరి జిల్లాలో 9 నెలల పాటు, చిత్తూరు ఎఎస్పీగా, అల్లూరి సీతా రామరాజు జిల్లా రంపచోడవరంలో ఒక సంవత్సరం పాటు ఒఎస్‌డిగా పని చేశామన్నారు. గోదావరి మావోయిస్టు ప్రాంతాల్లో రెండేళ్లు పని చేశామని చెప్పారు. గంజాయి నివారణకు ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. కర్నూలు జిల్లాలో 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై తమవంతుగా సత్వర చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాయలసీమ వాసిగా కర్నూలు జిల్లాకు రావడం సంతోషంగా ఉందన్నారు. మీడియా సహకారం అందించాలని కోరారు. సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి.ప్రసాద్, డీఎస్పీలు వెంకటాద్రి, వెంకట్రామయ్య, నాగభూషణం, యుగంధర్ బాబు, వినోద్ కుమార్, కెవి.మహేష్, ఇలియాజ్ బాషా, డిపిఒ ఎఒ సురేష్ బాబు, సిఐలు ఉన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్పీ కృష్ణకాంత్

రీసర్వే, స్పందనపై ప్రత్యేక దృష్టి

- జెసిగా బాధ్యతలు స్వీకరించిన నారపురెడ్డి మౌర్య

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం అమలు, స్పందనలో వచ్చే రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని జెసి నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జెసిగా నారపురెడ్డి మౌర్య బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. జిల్లాకు జెసిగా రావడం సంతోషంగా ఉందన్నారు. గతంలో జెసి (హౌసింగ్)గా పనిచేసిన అనుభవం ఉండడం వల్ల జిల్లాలో ఉన్న సమస్యలపై మంచి అవగాహన ఉందన్నారు. నంద్యాల జెసిగా కూడా కొంత కాలం పని చేశానని, అనంతరం మెటర్నిటీ సెలవుల్లో వెళ్లినట్లు తెలిపారు. మే 12 వరకు సెలవు ఉన్నప్పటికీ, ప్రభుత్వం కర్నూలు జెసిగా ఉత్తర్వులు ఇచ్చినందున విధులకు హాజరయినట్లు చెప్పారు. జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం అమలు, స్పందనలో వచ్చే రెవెన్యూ సమస్యలు, ఆర్ఒఆర్ కేసులపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటామని, పిటిషనర్లు సమస్యలు తెలుపుకోవచ్చని సూచించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జెసికి డిఆర్ఒ నాగేశ్వర రావు, పలువురు జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు..

రాజకీయంగా ఏ విధమైన ఒత్తిడి చేయలేదు : కర్నూలు జెసిగా పోస్టింగ్ అంశంలో తాను రాజకీయ ఒత్తిడి చేసినట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన వార్త వాస్తవం కాదని జెసి తెలిపారు. వాస్తవంగా తనకు మే 12 వరకు మెటర్నిటీ లీవ్ ఉందని, అయినా ప్రభుత్వం తిరుపతి మున్సిపల్ కమిషనర్‌గా ఉత్తర్వులు ఇవ్వడం వల్ల అక్కడకు వెళ్లాలనుకున్నానని చెప్పారు. మళ్లీ ప్రభుత్వం కర్నూలు జెసిగా ఉత్తర్వులు ఇవ్వడం వల్ల సెలవు రద్దు చేసుకుని కర్నూలులో బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఐఎఎస్ అధికారిగా ప్రభుత్వం ఎక్కడకు ఉత్తర్వులు ఇచ్చినా వెళ్లాల్సిన బాధ్యత తనపై ఉంటుందని ఆమె వివరణ ఇచ్చారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న జెసి నారపురెడ్డి మౌర్య



మాకినేని బసవపున్నయ్య చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న సిపిఎం నాయకులు

పీడిడుతుల పక్షాన పోరాడిన బసవపున్నయ్య

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పీడిత ప్రజల విముక్తి కోసం మాకినేని బసవ పున్నయ్య పోడారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పి.నిర్మల అన్నారు. బుధవారం మార్క్సిస్టు సైద్ధాంతిక సేనాని మాకినేని బసవపున్నయ్యగారి 31వ వ వర్ధంతిని కర్నూలు కార్మిక కర్షక భవన్‌లో న్యూ సిటీ కార్యదర్శి టి. రాముడు అధ్యక్షతన నిర్వహించారు. సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.నిర్మల, కెవి.నారాయణ, జిల్లా నాయకులు ఎండి.అం జిబాబు, ఎంజరాజశేఖర్ మాకినేని బసవ పున్నయ్య చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. పి.నిర్మల, ఎండి అంజిబాబు మాట్లాడుతూ మాకినేని బసవపున్నయ్య మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలకు కట్టుబడి జీవితాంతం పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడారన్నారు. గుంటూరు జిల్లా తూర్పు పాలెంలో జన్మించిన ఆయన 1934లో కమ్యూనిస్ట్ పార్టీలో చేరారని అన్నారు. గుంటూరు జిల్లా పార్టీ ఆర్గనైజర్‌గా 1934-40 కాలంలో పనిచేశారు. 1936లో జరిగిన విద్యార్థిసంఘం సంస్థాపక మహాసభలో జతీయ స్థాయి ఉప కార్యదర్శిగా ఎన్నికయ్యారన్నారు. గుంటూరు జిల్లా పార్టీ కార్యదర్శిగా, 1948లో కలకత్తాలో జరిగిన సిపిఐ ద్వితీయ మహాసభలో కేంద్ర కమిటీకి ఎన్నికయ్యారన్నారు. ఆ తరువాత 1950లో పొలిట్ బ్యూరోకి ఎన్నికయ్యారని, ఆ స్థానంలో 40 సంవత్సరాలు కొనసాగారన్నారు. మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలకు కట్టుబడి జీవితాంతం పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడారు. తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటములోప్రముఖ పాత్ర వహించారన్నారు. సుందరయ్య లాంటి నాయకులతో కలిసి తెలంగాణా సాయుధ పోరాటములో పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యునిగా 1952 నుంచి 1966 వరకు పీడిత ప్రజా సమస్యలపై పోరాటం చేశారు. చైనాతోయుద్ధం సందర్భముగా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సార్లు జైలులో పెట్టిందని, బసవపున్నయ్య ఆనాడు చెప్పిన అంశాలను చాలాకాలం తరువాత భారత పాలక వర్గాలు అంగీకరించారన్నారు. బసవపున్నయ్య ఢిల్లీలోని తన నివాసములో 1992, ఏప్రిల్ 12 న మరణించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ సాయి బాబా, ఆర్.నరసింహులు, జె. నాగేశ్వరరావు, ఎం. గోపాల్. ఎస్.మొహమ్మద్‌రఫీ. సి.గురు శేఖర్, సిశ్రీనివాసులు, జి. మద్దిలేటి, బసవయ్య, బతుకన్న, ప్రజా నాట్య మండలి కళాకారులు, రాజు, ఆశన్న, సుంకన్న, లోకేష్ నోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎపి లోకాయుక్తను కలిసిన ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఎపి లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణ్ రెడ్డిని కర్నూలు జిల్లా నూతన ఎస్‌పిగా భాధ్యతలు చేపట్టిన జి.కృష్ణకాంత్ బుధవారం కర్నూలు సంతోష్ నగర్ లోని లోకాయుక్త కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



రీసర్వేకు ఏర్పాట్లు పూర్తి

- డ్రోన్ కెమెరాతో ఏరియా సర్వే - మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని


రీసర్వేకు డ్రోన్ కెమెరాను ప్రారంభిస్తున్న కమిషనర్

పట్టణంలో త్వరలో జరిగే ఏరియల్ రీ సర్వేకు అన్ని ఏర్పాట్లు సంసిద్ధం చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు తెలిపారు. డ్రోన్ కెమెరాతో ఏరియల్ సర్వేను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆదోని మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రాంతాన్ని డ్రోన్ కెమెరాతో ఫొటోలు తీసి పొందుపరుస్తామని తెలిపారు. వచ్చిన ఫొటోల ఆధారంగానే రీ సర్వే జరుగుతుందన్నారు. ఖాళీ స్థలాలు నివాసాలు, పార్కులు, ఇతర భవనాలు, వ్యవసాయ భూముల వివరాలు తెలుస్తాయని చెప్పారు. ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని ఏరియా 37.12 స్క్వేర్ కిలోమీటర్లు విస్తీర్ణం ఉందన్నారు. మున్సిపల్ ఇంజినీర్ నాగభూషణం రెడ్డి, ప్లానింగ్ సెక్రటరీలు ఉన్నారు.

'ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి బి.రాముడు డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలీసులు నిత్యం అక్రమ చలానాలు రూపంలో వేల రూపాయలు వేస్తున్నారని, జిఒ 21ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులపై భారాలు తగ్గించడానికి పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్ర సుంకాన్ని రద్దు చేయాలని కోరారు. ఆటో కార్మికులు మోహన్ దాస్, షేక్ షబ్బీర్, మధుగౌడ, చంద్రశేఖర్, రాజు, రాజశేఖర్ పాల్గొన్నారు.

టిడిపి నాయకుని కుటుంబానికి వైకుంఠం పరామర్శ

ప్రజాశక్తి - చిప్పగిరి

టిడిపి నాయకుని కుటుంబాన్ని టిడిపి ఆలూరు నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం మల్లికార్జున చౌదరి పరామర్శించారు. చిప్పగిరి మండలం దౌల్తాపురం గ్రామంలో వైకుంఠం శ్రీరాములు ముఖ్య అనుచరులు నల్ల అంజినయ్య తల్లి మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న వైకుంఠం మల్లికార్జున చౌదరి బుధవారం దౌల్తాపురం గ్రామానికి చేరుకొని ఆమె మృతదేహానికి పూలమాల వేసి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. టిడిపి నంచర్ల గ్రామ నాయకులు శివలింగ, గుర్రం అనిల్, ఎల్లంకి నారాయణ స్వామి, గౌతమ్ నాయుడు పాల్గొన్నారు.

ఆడిటోరియం ఏర్పాటుకు చొరవ చూపాలి

- జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అంకయ్య

ప్రజాశక్తి - మంత్రాలయం

కర్నూలు నగరంలో ఆడిటోరియం ఏర్పాటుకు నూతన కలెక్టర్ సృజన చొరవ చూపాలని జిల్లా కళాకారులు సంక్షేమ సంఘం అధ్యక్షులు గుర్రపుశాల అంకయ్య కోరారు. బుధవారం స్థానిక శ్రీరాఘవేంద్ర నాటక కళా సమితి సభ్యులతో కలిసి చర్చించిన అనంతరం రాఘవేంద్రస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని 300 మంది సభ్యులతో 2008 సంవత్సరంలో రంగస్థల కళాకారుల సంఘం రిజిస్ట్రేషన్ జరిగిందని తెలిపారు. నాడు పాతబస్టాండ్ సమీపంలో ఉన్న ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను పడగొట్టి కాంప్లెక్స్‌ను నిర్మించారని చెప్పారు. ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను నిర్మించాలని నాటి కలెక్టర్ బలరామయ్యను కోరగా హామీ ఇచ్చారని, బదిలీ కారణంగా అలాగే నిలిచి పోయిందని తెలిపారు. 1994లో రాజ్ విహార్ సెంటర్ వద్ద ఆర్‌టిసి బస్సులు నిలిపే స్థలంలో నిర్మించ తలపెట్టి మళ్లీ వెనుకబడి పోయిందని చెప్పారు. ఈ విషయంపై వచ్చిన ప్రతి కలెక్టర్‌ను కలిశామని, ప్రస్తుతం కలెక్టర్‌గా బలరామయ్య కుమార్తె రావడంతో మళ్లీ ఆశలు చిగురించాయని తెలిపారు. నాడు కలెక్టర్ హోదాలో తండ్రి బలరామయ్య ఇచ్చి హామీని నేడు కలెక్టర్ హోదాలో కుమార్తె నెరవేర్చాలని కోరారు. కళాకారులకు పింఛన్లు, ఉచితంగా బస్సు పాసులు, ఇంటి స్థలాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కళాకారులతో కలిసి కలెక్టరేట్ వద్ద నిరసన చేపడతామని హెచ్చరించారు. కవి, హార్మోనిస్టులు రాంగోవిందు, మహేష్, కళాకారులు వడ్డే నారాయణ, చిన్న సుంకప్ప, మాచాపురం వెంకటేష్, సాగర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు మరువలేనివి : జడ్‌పిటిసి

ప్రజాశక్తి - చిప్పగిరి


విరాళం అందజేస్తున్న జడ్‌పిటిసి విరుపాక్షి

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలు మరువలేనివని, ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని పంచాయతీ రాజ్ వింగ్ అండ్ జోనల్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు, జడ్‌పిటిసి విరుపాక్షి తెలిపారు. బుధవారం హాలహర్వి మండలం విరుపాపురం గ్రామ పెద్దలు చిప్పగిరి జడ్‌పిటిసి స్వగృహానికి వెళ్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసే అంబేద్కర్ విగ్రహానికి సహాయం అందించాలని కోరారు. ఆయన వెంటనే స్పందిస్తూ అంబేద్కర్ విగ్రహానికి తన వంతుగా రూ.20 వేలను గ్రామ పెద్దలు కత్తి రామాంజనేయులు, ఎల్లప్ప, మల్లికార్జున, రాజుకు అందజేశారు. వెంటనే స్పందించినందుకు జడ్‌పిటిసి విరుపాక్షికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రచార జయభేరిని జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - ఆదోని

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 14 నుంచి 30 వరకు జరిగే ప్రచార భేరిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ కోరారు. బుధవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచుతూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతోందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు రాయితీలను ఇస్తూ ప్రజలపై భారాలు మోపడం తగదన్నారు. బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో ప్రచార భేరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు లక్ష్మన్న, లింగన్న, పట్టణ కమిటీ సభ్యులు గోపాల్, తిప్పన్న, వీరేష్, కృష్ణమూర్తి, నాగేంద్ర, వెంకటేష్, మునెప్ప, నాగరాజు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఎఐటియుసి పట్టణ అధ్యక్షులు ఒ.బి.నాగరాజు అధ్యక్షతన ప్రజా సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.అజయ్ బాబు, పట్టణ కార్యదర్శి సుదర్శన్, మండల కార్యదర్శి బస్సాపురం గోపాల్ మాట్లాడారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈనెల 14 నుంచి 30 వరకు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రచార భేరిని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు వెంకన్న, ప్రకాష్, కల్లు బావిరాజు, హుస్సేని, శ్రీనివాసులు, మరాఠి గేరి నాగరాజు, వైటి.భీమేష్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాధాకృష్ణ


మాట్లాడుతున్న అజయ్ బాబు

సంఘటన స్థలాన్ని డీఎస్పీ పరిశీలన

ప్రజాశక్తి - కోసిగి రూరల్

కోసిగిలో మూడో వార్డులోని మారెమ్మ గుడి స్థలం విషయంలో బీసీలకు, ఎస్సీలకు మధ్య ఘర్షణ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై బుధవారం ఆదోని డీఎస్పీ వినోద్ కుమార్, తహశీల్దార్ రుద్రగౌడ్, సిఐ ఎరిషావలీ, ఎస్ఐ రాజారెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇరు వర్గాల పెద్దలతో డీఎస్పీ వినోద్ కుమార్ మాట్లాడి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడో వార్డులో ఎస్సీలకు చెందిన మారెమ్మ గుడి అక్కడే ఉండేదని గుర్తించామన్నారు. మారెమ్మ గుడి పాతది కావడంతో, వేరేచోట మారెమ్మ గుడిని ఎస్సీలు కట్టుకున్నారని తెలిపారు. పాత మారెమ్మ గుడి స్థలం ఖాళీగా ఉండడంతో కొంత మంది బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు గుడిసెలు వేసుకున్నారని చెప్పారు. మారెమ్మ గుడి స్థలంలో గుడిసెలు వేసుకున్న వారికి రెవెన్యూ చట్టం ప్రకారం నోటీసులు ఇచ్చి ఖాళీ చేయిస్తామన్నారు. ఇరు వర్గాలకు చెందిన అటు ఏడుగురిపైనా, ఇటు ఏడుగురిపైనా బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు. సంఘటన స్థలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా ప్రత్యేకంగా పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఇరువర్గాలకు ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విచారణలో రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది, ఇరు వర్గాల పెద్దలు ఉన్నారు.


భూ రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

పట్టణాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేసేందుకు, పరిశుభ్రతను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని శంకర్ నగర్ వీధిలో రూ.13 లక్షలతో కొత్తగా మరుగునీటి కాలువలు నిర్మించేందుకు ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత అధ్యక్షతన భూమి పూజ నిర్వహించారు. అలాగే పారిశుధ్య పనులకు వినియోగించేందుకు నూతనంగా కొనుగోలు చేసిన మూడు ట్రాక్టర్లకు మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పట్టణంలో అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని, త్వరలోనే రోడ్ల విస్తరణ పనులు చేపడతామని తెలిపారు. ఇందుకోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశారని చెప్పారు. ఈ పనుల కోసం ప్రభుత్వం పూర్తిగా అనుమతి ఇచ్చిందని వివరించారు. పట్టణంలో పారిశుధ్య సమస్య ఉండకూడదని, చెత్త ఎక్కడ పడితే అక్కడ ఉండరాదని చెప్పారు. పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, పట్టణ ప్రజలు సైతం ఇందుకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి కోరారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. చెత్త తరలింపు కోసం కొత్తగా ట్రాక్టర్లు కొనుగోలు చేశామని, నేటి నుంచి వినియోగంలోకి తీసుకొస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ మధుసూదన్, మున్సిపల్ అధికారులు, వైసిపి నాయకులు నాగేంద్ర, కామాక్షి తిమ్మప్ప, మాధవ రెడ్డి, వీరభద్ర రెడ్డి, గోవిందరాజులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కబళిస్తున్న గుండెపోటు

- ఏడాదిలో ఒకే కుటుబానికి చెందిన ముగురు మృతి

- ఆలూరులో బిల్లేకల్లు లైన్‌మేన్ మృతి

ప్రజాశక్తి - ఆస్పరి

గుండెపోటు రూపంలో ఒకే కుటుంబాన్ని మృత్యువు కబళించింది. ఏడాదిలో ముగ్గురు మృత్యువాత పడ్డారు. మండలంలోని హాలిగెర గ్రామానికి చెందిన కంచి మహానంది (45) బిల్లేకల్లు విద్యుత్ లైనమేన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం ఆలూరులో గుండెపోటుతో మృతి చెందారు. బిల్లేకల్లులో విధులు ముగించుకొని ఆలూరుకు వెళ్లగా అక్కడే గుండెపోటుకు గురయ్యారు. వెంటనే ఆలూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మహానంది తమ్ముడు ఆనంద్ కూడా 8 నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. 5 నెలల క్రితం మహానంది భార్య అరుణ గుండెపోటుతో మృతి చెందారు. ఏడాది వ్యవధిలో ఒకే కుటుంబంలో గుండెపోటుతోనే ముగ్గురు మృతి చెందడం ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. తల్లిదండ్రులను కోల్పోవడంతో ఆ పిల్లలు అనాథలయ్యారని గ్రామస్తులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. తమకు ధిక్కెవరంటూ చిన్నారులు రోధించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.


మహానంది (ఫైల్)

శ్రీమఠంలో పేజావర మఠం పీఠాధిపతులు

ప్రజాశక్తి - మంత్రాలయం + ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని పేజావర మఠం పీఠాధిపతులు శ్రీవిశ్వ ప్రసన్న తీర్థుల బుధవారం దర్శించుకున్నారు. ఉడిపి అష్ట మఠాల్లో ఒకటైన పేజావర పీఠాధిపతులు దర్శనార్థం ఆలయం చేరుకోగా శ్రీమఠం అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ఆయనకు శేష వస్త్రం, ఫల పుష్పాలతో పూల మాల వేసి సన్మానించారు. అనంతరం ఆయన కూడా పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులను శాలువా, ఫల పుష్పాలతో పూల మాల వేసి సన్మానించారు. శ్రీమఠం అభివృద్ధి కార్యక్రమాలైన దాససాహిత్య మ్యూజియం, హరికథామృతసార మ్యూజియం, మధ్వ కారిడార్‌ను పరిశీలించి అభివృద్ధిపై సంతోషం వ్యక్తం చేశారు.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE: KURNOOL AT ADONI
I.A.No. 119/2022 in A.S.NO. 22/2017

Between;
Syndicate Bank, Adoni Branch, rep by its present Manager. ...Petitioner.
Versus
B. Shaikshavali died by L.Rs and others. ...Respondents.

To.
The Respondents No.4 to 6:

4. Smt.Burujula Jareena Bee W/o. Late Burujula Shaikshavali, Muslim, aged about 44 years, resident of Door No.17-929, Y.S.R.Nagar, Near Community Hall, Adoni Town, Kurnool District. Cell No.9701571885 and 9491857308

5. Minor Burujula Shaheena Anjum D/o. Late Burujula Shaikshavali, Muslim, aged about 14 years, Minor, represented by his mother and guardian Smt.Burujula Jareena Bee, resident of Door No.17 929, Y.S.R.Nagar, Near Community Hall, Adoni Town, Kurnool District. Cell No.9701571885 and 9491857308.

6. Minor Burujula Sania D/o. Late Burujula Shaikshavali, Muslim, aged about 16 years, Minor, represented by his mother and guardian Smt.Burujula Jareena Bee, resident of Door No.17-929, Y.S.R.Nagar. Near Community Hall, Adoni Town. Kurnool District. Cell No.9701571885 and 9491857308.

Whereas the above named petitioner/Appellant Bank has filed this application requesting the Hon'ble Court to set aside the abatement against the deceased first respondent. You are hereby noticed to appear before this Hon'ble Court on 20-04-2023 at 10-30 A.M either int person or through an Advocate to answer the above application, failing which, the matter will be decided in your absence and you will be made. exparte.

\\BY ORDER OF THE COURT//
Date of Hearing: 20-04-2023.
Sd/-Sri P.Jaya Theertha. Smt.M.Suneetha, Sri P.Vadiraja.
Advocate for Petitioner, Adoni.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE: KURNOOL AT ADONI
I.A.No.118/2022 in A.S.NO. 22/2017

Between;
Syndicate Bank, Adoni Branch, rep by its present Manager. ...Petitioner.
Versus.
B. Shaikshavali died by L.Rs and others. ...Respondents.

To,
The Respondents No.4 to 6:

4. Smt.Burujula Jareena Bee W/o. Late Burujula Shaikshavali, Muslim, aged about 44 years, resident of Door No.17-929, Y.S.R.Nagar, Near Community Hall, Adoni Town. Kurnool District. Cell No.9701571885 and 9491857308.

5. Minor Burujula Shaheena Anjum D/o. Late Burujula Shaikshavali, Muslim, aged about 14 years, Minor, represented by his mother and guardian Smt.Burujula Jareena Bee, resident of Door No.17- 929, Y.S.R.Nagar, Near Community Hall, Adoni Town, Kurnool District. Cell No.9701571885 and 9491857308.

6. Minor Burujula Sania D/o. Late Burujula Shaikshavali, Muslim, aged about 16 years, Minor, represented by his mother and guardian Smt.Burujula Jareena Bee, resident of Door No.17-929, Y.S.R.Nagar, Near Community Hall, Adoni Town, Kurnool District. Cell No.9701571885 and 9491857308.

Whereas the above named petitioner/Appellant Bank has filed this application requesting the Hon'ble Court to condone the delay of 578 days in filing the petition to set aside the abatement against the deceased first respondent. You are hereby noticed to appear before this Hon'ble Court on 20-04-2023 at 10-30 AM either in person or through an Advocate to answer the above application, failing which, the matter will be decided in your absence and you will be made exparte.

// BY ORDER OF THE COURT//
Date of Hearing: 20-04-2023.
Sd/- Sri P.Jaya Theertha, Smt.M.Suneetha. Sri P.Vadiraja,
Advocate for Petitioner. Adoni.

మహారాజ శ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S . NO. 942/ 2020

S.G. గంటామని ...వాది
-Vs-
షేక్.చాంద్ బాషా వగైరా. ...ప్రతివాదులు

2వ ప్రతివాదికి దావా సమన్లు

2.P. లేపాక్షి రెడ్డి తండ్రి P. వీరా రెడ్డి, ఇంటి నెం.2-40 పార్ల పల్లి గ్రామం, ఎమ్మిగనూరు (మం), కర్నూలు జిల్లా.

పై నంబరు దావా లో వాది దావా షెడ్యూలు దాఖలా ఆస్తికి తానే హక్కుదారుడనని సదరు ఆస్తిలో 1,2, ప్రతివాదులు గానీ వారి మనుషులు గానీ ప్రవేశించకుండా వాది యొక్క స్వాధీనాన్నీ మరియు హక్కును భంగం కలిగించకుండా కాన్సక్యుషనల్ ఇంజన్‌క్షన్ ఉత్తర్వు కోరుతూ దావా దాఖలు చేసినాడు. ఇందులో 2వ ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 20-04-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

SCHEDULE : Plot no.58 situated in Sy.no. 128/1, 128/3, 340 in Sri Shiva Keshava Nagar with LP No. 78/82 for an extent of 272.22 sq yards situated within the village limits of Kallur and within the Sub-Registration of Kallur in Kurnool Dist., Bounded by:
East : Plot no.59, West : Plot no.57,
North : 33 feet road, South :Plot no.63.
Market Value : 14,15,544 /-

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 20-04-2023

D.**భాస్కర్ రెడ్డి,**
D.**సత్య నారాయణ రెడ్డి,**
వాది పరం న్యాయవాదులు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A No. 166/2020 in O.S . NO. 942/ 2020

S.G. గంటామని. ...వాది/అర్జీదారు
-Vs-
షేక్.చాంద్ బాషా వగైరా. ...ప్రతివాదులు/ రెస్పాండెంట్లు

2వ రెస్పాండెంటు (ప్రతివాది) కు ఆర్డర్ 39 రూలు1&2 మరియు C.P.C ప్రకారం నోటీసులు

2.P. లేపాక్షి రెడ్డి తండ్రి P. వీరా రెడ్డి, ఇంటి నెం.2-40 పార్ల పల్లి గ్రామం, ఎమ్మిగనూరు (మం), కర్నూలు జిల్లా.

పై నంబరు దావా లో వాది దావా షెడ్యూలు దాఖలా ఆస్తికి తానే హక్కుదారుడనని తన యొక్క స్వాధీనాన్నీ మరియు హక్కును భంగం కలిగించకుండా కోరుతూ దావా దాఖలు చేస్తు. ఇందులో ప్రతివాదులు గానీ వారి మనుషులు గానీ ప్రవేశించకుండా ఇంటిరిమ్ ఇంజన్‌క్షన్ ఉత్తర్వు కోరి అర్జీదారు అర్జీ దాఖలు చసినది. ఇందులో 2వ రెస్పాండెంటు అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 20-04-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

SCHEDULE : Plot no.58 situated in Sy.no. 128/1, 128/3, 340 in Sri Shiva Keshava Nagar with LP No. 78/82 for an extent of 272.22 sq yards situated within the village limits of Kallur and within the Sub-Registration of Kallur in Kurnool Dist., Bounded by:
East : Plot no.59, West : Plot no.57,
North : 33 feet road, South :Plot no.63.
Market Value : 14,15,544 /-

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 20-04-2023

D.**భాస్కర్ రెడ్డి,**
D.**సత్య నారాయణ రెడ్డి,**
వాది పరం న్యాయవాదులు, కర్నూలు.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE: KURNOOL AT ADONI,
I.A.No.123/2022 in A.S.NO. 22/2017

Between:
Syndicate Bank, Adoni Branch, rep by its present Manager. ...Petitioner.
Versus.
B. Shaikshavali died by L.Rs and others. ...Respondents.

To,
The Respondents No.4:

4. Smt.Burujula Jareena Bee W/o. Late Burujula Shaikshavali, Muslim, aged about 44 years, resident of Door No.17-929, Y.S.R.Nagar, Near Community Hall, Adoni Town, Kurnool District. Cell No.9701571885 and 9491857308.

Whereas the above named petitioner/Appellant Bank has filed this application requesting the Hon'ble Court to appoint you as guardian of your minor children namely Burujula Shaheena Anjum and Burujula Sania in the above appeal No.A.S.No.22/2017. You are hereby noticed to appear before this Hon'ble Court on 20-04-2023 at 10-30 A.M either in person or through an Advocate to answer the above application, failing which, the matter will be decided in your absence and you will be made exparte.

// BY ORDER OF THE COURT//
Date of Hearing: 20-04-2023.
Sd/- Sri P.Jaya Theertha, Smt.M.Suneetha, Sri P.Vadiraja,
Advocate for Petitioner, Adoni.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE: KURNOOL AT ADONI.
IA.No.122/2022 in A.S.NO. 22/2017

Between:
Syndicate Bank, Adoni Branch, rep by its present Manager. ...Petitioner.
Versus.
B. Shaikshavali died by L.Rs and others. ...Respondents.

To,
The Respondents No.4 to 6:

4. Smt.Burujula Jareena Bee W/o. Late Burujula Shaikshavali, Muslim, aged about 44 years, resident of Door No.17-929, Y.S.R.Nagar, Near Community Hall, Adoni Town, Kurnool District. Cell No.9701571885 and 9491857308.

5. Minor Burujula Shaheena Anjum D/o. Late Burujula Shaikshavali, Muslim, aged about 14 years, Minor, represented by his mother and guardian Smt.Burujula Jareena Bee, resident of Door No.17- 929, Y.S.R.Nagar, Near Community Hall, Adoni Town, Kurnool District. Cell No.9701571885 and 9491857308.

6. Minor Burujula Sania D/o. Late Burujula Shaikshavali, Muslim, aged about 16 years, Minor, represented by his mother and guardian Smt.Burujula Jareena Bee, resident of Door No.17-929, Y.S.R.Nagar, Near Community Hall, Adoni Town, Kurnool District. Cell No.9701571885 and 9491857308.

Whereas the above named petitioner/Appellant Bank has filed this application requesting the Hon'ble Court to add you as respondents No. 4 to 6 in the appeal A.S.No.22/2017 being the legal heirs of deceased first respondent namely B.Shaikshavali. You are hereby noticed to appear before this Hon'ble Court on 20-04-2023 at 10-30 A.M either in person or through an Advocate to answer the above application, failing which, the matter will be decided in your absence and you will be made exparte.

// BY ORDER OF THE COURT//
Date of Hearing: 20-04-2023.
Sd/- Sri P.Jaya Theertha, Smt.M.Suneetha, Sri P.Vadiraja,
Advocate for Petitioner, Adoni.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE: KURNOOL AT ADONI
I.A.No.120/2022 in A.S.NO. 22/2017

Between;
Syndicate Bank, Adoni Branch, rep by its present Manager. ...Petitioner.
Versus.
B.Shaikshavali died by L.Rs and others. ...Respondents.

To,
The Respondents No.4 to 6:

4. Smt.Burujula Jareena Bee W/o. Late Burujula Shaikshavali, Muslim, aged about 44 years, resident of Door No.17-929, Y.S.R.Nagar, Near Community Hall, Adoni Town, Kurnool District. Cell No.9701571885 and 9491857308.

5. Minor Burujula Shaheena Anjum D/o. Late Burujula Shaikshavali, Muslim, aged about 14 years, Minor, represented by his mother and guardian Smt.Burujula Jareena Bee, resident of Door No.17- 929, Y.S.R.Nagar, Near Community Hall, Adoni Town, Kurnool District. Cell No.9701571885 and 9491857308.

6. Minor Burujula Sania D/o. Late Burujula Shaikshavali, Muslim, aged about 16 years, Minor, represented by his mother and guardian Smt.Burujula Jareena Bee, resident of Door No.17-929, Y.S.R.Nagar, Near Community Hall, Adoni Town, Kurnool District. Cell No.9701571885 and 9491857308.

Whereas the above named petitioner/Appellant Bank has filed this application requesting the Hon'ble Court to add you as Defendants No. 4 to 6 in the suit being the legal heirs of deceased first respondent namely B.Shaikshavali. You are hereby noticed to appear before this Hon'ble Court on 20-04-2023 at 10-30 A.M either in person or through an Advocate to answer the above application, failing which, the matter will be decided in your absence and you will be made exparte.

// BY ORDER OF THE COURT//
Date of Hearing: 20-04-2023.
Sd/- Sri P.Jaya Theertha, Smt.M.Suneetha, Sri P.Vadiraja.
Advocate for Petitioner, Adoni.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE: KURNOOL AT ADONI.
I.A.No.121/2022 in A.S.NO. 22/2017

Between;
Syndicate Bank. Adoni Branch, rep by its present Manager. ...Petitioner.
Versus.
B. Shaikshavali died by L.Rs and others. ...Respondents.

To,
The Respondents No.4 to 6:

4. Smt.Burujula Jareena Bee W/o. Late Burujula Shaikshavali, Muslim, aged about 44 years, resident of Door No.17-929, Y.S.R.Nagar, Near Community Hall, Adoni Town, Kurnool District. Cell No.9701571885 and 9491857308.

5. Minor Burujula Shaheena Anjum D/o. Late Burujula Shaikshavali, Muslim, aged about 14 years, Minor, represented by his mother and guardian Smt.Burujula Jareena Bee, resident of Door No.17- 929, Y.S.R.Nagar, Near Community Hall, Adoni Town, Kurnool District. Cell No.9701571885 and 9491857308.

6. Minor Burujula Sania D/o. Late Burujula Shaikshavali, Muslim, aged about 16 years, Minor, represented by his mother and guardian Smt.Burujula Jareena Bee, resident of Door No.17-929, Y.S.R.Nagar, Near Community Hall, Adoni Town, Kurnool District. Cell No.9701571885 and 9491857308.

Whereas the above named petitioner/Appellant Bank has filed this application requesting the Hon'ble Court to condone the delay of 638 days in filing the application to add you as respondents No. 4 to 6 in the appeal A.S.No.22/2017 being the legal heirs of deceased first respondent namely B.Shaikshavali. You are hereby noticed to appear before this Hon'ble Court on 20-04-2023 at 10-30 A.M either in person or through an Advocate to answer the above application, failing which, the matter will be decided in your absence and you will be made exparte.

// BY ORDER OF THE COURT//
Date of Hearing: 20-04-2023.
Sd/- Sri P.Jaya Theertha, Smt.M.Suneetha, Sri P.Vadiraja,
Advocate for Petitioner, Adoni.

ఉపాధి పనుల వద్ద జాగ్రత్తలు అవసరం : ఎపిఒ మాధవ శంకర్

ప్రజాశక్తి - చిప్పగిరి

ఎండలు ఎక్కువైనందున ఉపాధి హామీ పనులు చేసుకునే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించేలా చూసుకోవాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎపిఒ మాధవ శంకర్ సూచించారు. బుధవారం చిప్పగిరి మండల కార్యాలయంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధి కూలీలందరూ వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలతో ఉండేలా చూసుకోవాలన్నారు. ఉదయం వేకువ జామునే పనులకు వెళ్లి ఎండలు వచ్చేలోపు కొలతలకు సరిపడే పనులు చేసుకుని తిరిగి రావాలని తెలిపారు. దినసరి వేతనం ప్రభుత్వం రూ.272 చేసిందన్నారు. పనులు చేసే దగ్గర తాగునీరు తప్పనిసరిగా ఉంచుకోవాలని తెలిపారు. వేతనాలు ఆలస్యం కావడం వాస్తవమేనని, పెండింగ్ వేతనాలను ప్రభుత్వం తొందరలోనే చెల్లిస్తుందని చెప్పారు. మారుతి, ఆనంద్, నాగరాజు, పులి రాజు పాల్గొన్నారు.

యాచకుడు షరీఫ్ మృతి

- ఇస్లాం సంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు

- రూ.2.90 లక్షలు స్వాధీనం చేసుకున్న వక్ఫ్ బోర్డు అధికారులు

ప్రజాశక్తి - హోళగుంద

ఎల్లార్తి దర్గా పరిసరాల్లో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న మహ్మద్ షరీఫ్ (62) బుధవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. రెండురోజుల క్రితం షరీఫ్ భిక్షాటన చేసి పొదుపు చేసుకున్న సొమ్మును కొందరు తీసుకోవడంతో తన డబ్బులు పోయాయని మనోవేదనకు గురై కన్నీటి పర్యంతమయ్యేవారని పలువురు వాపోయారు. తెల్లవారుజామున విగత జీవిగా పడి ఉండడంతో చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. రెవెన్యూ అధికారులు, పోలీసుల సమక్షంలో షరీఫ్‌కు ఇస్లాం సంప్రదాయాల ప్రకారం ముస్లింలు అంత్యక్రియలు నిర్వహించారు. షరీఫ్ డబ్బులను వక్ఫ్ బోర్డు అధికారి మహ్మద్ అజీమ్‌కు దర్గాలో పని చేస్తున్న రాముడు నుంచి రూ.2.90 లక్షలు రెవెన్యూ, పోలీసుల సమక్షంలో అప్పగించినట్లు ఎస్ఐ అబ్దుల్ జహీర్, ఆర్ఐ దినోజ్ కుమార్, వీఆర్ఒ ప్రహ్లాద్ తెలిపారు.

ఎమ్మెల్యే చొరవతో విద్యుత్ తీగల సమస్యకు శాశ్వత పరిష్కారం

- సర్పంచి తెల్లబండ్ల భీమయ్య

ప్రజాశక్తి - మంత్రాలయం


విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేస్తున్న అధికారులు

మంత్రాలయం రాఘవేంద్ర నగర్ కాలనీలోని ప్రధాన రహదారిపై కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగల సమస్యకు ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డి చొరవతో శాశ్వత పరిష్కారం లభించిందని సర్పంచి తెల్లబండ్ల భీమయ్య తెలిపారు. విద్యుత్ తీగలు వేలాడుతుండడంపై సర్పంచి భీమయ్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన విద్యుత్ అధికారులతో మాట్లాడి బుధవారం క్రేన్‌ల సహాయంతో పాత చిన్న విద్యుత్ స్తంభాలను తొలగించి పెద్ద విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయించారు. మరో రెండు పెద్ద స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ తీగలను పైకి వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ ఎఇ గోవిందు తెలిపారు. స్తంభం ఏర్పాటుకు గుంత తీస్తున్న సందర్భంలో సమీపంలో ఉన్న ఇంటి నీటి పైపు లైన్ పగిలిందని, ఉదయాన్నే కనెక్షన్స్ ఇచ్చి సమస్య లేకుండా చేస్తామని సర్పంచి భీమయ్య హామీ ఇచ్చారు.

ప్రతి ఇంట్లో నవరత్నాల వెలుగులు

- వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలతో ప్రతి ఇంట్లో వెలుగులు నిండాయని వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని స్థానిక 34వ వార్డులో 'జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హామీలన్నీ అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు ఆయనతోనే సాధ్యమని చెప్పారు. ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలకే అందిస్తూ మంచి పరిపాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డిని ప్రజలు మరోమారు ఆశీర్వదించాలని కోరారు. 34వ వార్డు ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రమేష్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ యుకె.రాజశేఖర్, కౌన్సిలర్ శివ ప్రసాద్, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ మన్సూర్ బాషా, ఇసా పాల్గొన్నారు.


చేనేతలతో మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి

వేదవతి సామర్థ్యాన్ని పెంచాలి

- ఆస్పరి మండలానికి వేదవతి నీరందించాలి

- ప్రసాద్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రెండు తెలుగు రాష్ట్రాల ఇన్‌ఛార్జీ విమలక్క

ప్రజాశక్తి - ఆస్పరి/ఆలూరు

వేదవతి ప్రాజెక్టు నీటి సామర్థ్యాన్ని 8 టిఎంసిలకు పెంచాలని ప్రసాద్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రెండు తెలుగు రాష్ట్రాల ఇన్‌ఛార్జీ విమలక్క, కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోహన్, ఆర్‌సిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, ఆర్‌సిసి రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్ డిమాండ్ చేశారు. వేదవతి నీటిని ఆస్పరి మండలానికి మళ్లించాలని కోరుతూ బుధవారం రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో రైతులు ఆలూరు మండలం పెద్దహోతూరు నుంచి ఆస్పరికి పాదయాత్ర నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాలకులు ఆస్పరి మండలం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. వేదవతి ప్రాజెక్టు డిజైన్‌ను 3 టిఎంసిల నుంచి 8 టిఎంసిల వరకు పెంచితే ఆస్పరి మండలానికి సాగునీరు అందించవచ్చని తెలిపారు. నిత్యం కరువు, కాటకాలతో అల్లాడే రైతులకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఆర్‌డిఎస్ కుడి కాలువ సామర్థ్యాన్ని పెంచి సాగునీటి విస్తీర్ణాన్ని పెంచాలని కోరారు. రైతుల సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. రాజ్ కుమార్, ఆర్‌సిసి నాయకులు అర్జున్, సురేంద్ర, అవతారం, రాంచరణ్, మహేంద్ర, రాజు, వరద రాజులు, మధు, జైపాల్, బసవ, రవి వర్మ, అనిల్, రామాంజి పాల్గొన్నారు.


పాదయాత్ర నిర్వహిస్తున్న నాయకులు, రైతులు





కార్బైడ్‌తో మాగించిన మామిడి పండ్లు

నేడు జిల్లాలోకి 'యువగళం'

- డి.రంగాపురం వద్ద ప్యాపిలి మండలంలోకి.. - ఉమ్మడి జిల్లాలో 35 రోజులు సాగే అవకాశం..



ప్యాపిలిలో ఏర్పాటు చేసిన స్వాగత బ్యానర్లు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గురువారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోకి ప్రవేశించనుంది. ప్యాపిలి మండలం డి.రంగాపురం వద్ద ఈ యాత్ర జిల్లాలోకి చేరుకోనుంది. ఉమ్మడి జిల్లాలో 35 రోజుల పాటు ఈ యాత్ర సాగే అవకాశం ఉంది...

చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో సాగి టిడిపి శ్రేణుల్లో జోష్ నింపిన నారా లోకేష్ యువగళం పాదయాత్ర సోమవారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోకి ప్రవేశించనుంది. అనంతపురం జిల్లా రాయలచెరువు నుంచి ప్యాపిలి మండలం డి.రంగాపురం వద్ద నంద్యాల జిల్లాలోకి ప్రవేశించనుంది. జిల్లా టిడిపి నాయకులు లోకేష్‌కు ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. అక్కడి నుంచి నల్లమేకల పల్లి, రాంపురం, జక్కసాని కుంట్ల, పీఆర్ పల్లి, గుడిపాడు, మాందొడ్డి, హెచ్ ఆర్ పల్లి మీదుగా ప్యాపిలి చేరుకుంటుంది. అనంతరం కలచట్ల, ఎస్. రంగాపురం మీదుగా తుగ్గలి మండలం శభాష్ పురం వద్ద పత్తికొండ నియోజకవర్గంలో ఆడుగు పెడతారు. రామలింగాయపల్లి క్రాస్, రాంపల్లి, ఆర్ఎస్ పెండేకల్లు, మారెల్ల, నల్లగుంట్ల మీదుగా ఎన్‌కె కొట్టాల వద్ద ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలంలోకి చేరుకుంటారు. అక్కడి నుంచి గుండ్లకొండ, గుడిమిరాళ్ల, బైరవాన్ కుంట, పలదొడ్డి, కె.వెంకటాపురం, గద్దెరాళ్ల మీదుగా మండలం కేంద్రం దేవనకొండకు చేరుకుంటారు. అక్కడి నుంచి అలారుదిన్నె బ్రిడ్జి, పుప్పాలదొడ్డి, కైరుప్పల, కారుమంచి, ములుగుండం మీదుగా ఆదోని నియోజకవర్గంలోని పెద్దపెండేకల్లుకు వస్తారు. ఆ నియోజకవర్గంలో ఆరేకల్లు, ఎస్.నాగులాపురం, కపటి మీదుగా పెద్దకడుబూరు మండలం రంగాపురం వద్ద మంత్రాలయం నియోజకవ ర్గంలో అడుగు పెడతారు. మంత్రాలయం నియోజకవర్గంలో పెద్దకడబూరు మండలం తరువాత నందవరం మండలం బాపురం వద్ద ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అడుగుపెడతారు. హాలహారా ధర్మాపురం, ముగతి క్రాస్ నుంచి ఎమ్మిగనూరు పట్టణం చేరుకుంటారు. అక్కడి నుంచి గోనెగండ్ల మండలం మీదుగా కోడుమూరు నియోజకవర్గంలోకి చేరుకొని గూడూరు, కర్నూలు రూరల్, కల్లూరు మండలాల్లో పాదయాత్ర సాగిస్తారు. అనంతరం కర్నూలు నగరంలో లోకేష్ పాదయాత్ర సాగిస్తారు. అక్కడితో కర్నూలు జిల్లాలో పాదయాత్ర ముగుస్తుంది.

నంద్యాల జిల్లాలో..

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో నందికొట్కూరు, జూపాడుబంగ్లా, పాములపాడు మీదుగా ఆత్మకూరు నియోజకవర్గానికి చేరుకుంటారు. అక్కడి నుంచి వెలుగోడు, బండి ఆత్మకూరు మీదుగా నంద్యాల చేరుకునే అవకాశం ఉంది. అలా కాకుండా నందికొట్కూరు, గడివేముల మీదుగా బండి ఆత్మకూరు చేరుకొని అక్కడి. నుంచి నంద్యాల చేరుకునే అవకాశం ఉంది. రెండు మార్గాల్లో ఒక దానిని పాదయాత్ర కమిటీ ఓకే చేసే అవకాశం ఉంది. అయితే శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే ఆత్మకూరు పట్టణం మీదుగా పాదయాత్ర సాగించాలని పట్టుబట్టినట్లు సమాచారం. ఆత్మకూరు మీదుగా పాదయాత్రను ఖరారు చేస్తే నందికొట్కూరు. నుంచి జూపాడుబంగ్లా, పాములపాడు మీదుగా శ్రీశైలం నియోజకర్గ కేంద్రమైన ఆత్మకూరు చేరుకుంటారు. అక్కడి నుంచి వెలుగోడు మీదుగా బండిఆత్మకూరు మీదుగా నంద్యాల చేరుకుంటారు. నంద్యాల పట్టణం నుంచి గోస్పాడు మండలం నుంచి బనగానపల్లె నియోజకవర్గంలో అడుగు పెడతారు. బనగానపల్లె, కోవెలకుంట్ల మండలాల మీదుగా దొర్నిపాడు మండలం మీదుగా ఆళ్లగడ్డ నియోజకవర్గానికి చేరుకుంటారు. ఆళ్లగడ్డ, చాగలమర్రి మండలాలు మీదుగా కడప జిల్లాలో అడుగుపెడతారు. ఉమ్మడి జిల్లాల్లో దాదాపు 35 రోజులు లోకేష్ పాదయాత్ర ఉండే అవకాశం ఉంది.

నేడు యాత్ర సాగనుందిలా..

10.00 - నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గంలో ప్రవేశం.
10.10 - డి.రంగాపురంలో స్థానికులతో మాటామంతీ.
11.20 - నల్లమేకలపల్లి గ్రామస్తులతో సమావేశం.
11.50 - రాంపురం క్రాస్ వద్ద స్థానికులతో మాటామంతీ.
12.05 - జక్కసానికుంట్లలో ఎస్సీ సామాజికవర్గీయులతో ముఖాముఖి.
1.05 - జక్కసానికుంట్లలో భోజన విరామం.
3.00 - జక్కసానికుంట్లలో యువతతో ముఖాముఖి.
4.00 - జక్కసానికుంట్ల నుంచి పాదయాత్ర ప్రారంభం.
5.00 - పిఆర్ పల్లి గ్రామస్తులతో మాటామంతీ.
6.40 - గుడిపాడులో విడిదికేంద్రంలో బస.

సభా స్థలాన్ని టిడిపి నేతలు పరిశీలన

ప్రజాశక్తి - ప్యాపిలి

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర నేడు ప్యాపిలి మండలం డి.రంగాపురం గ్రామంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా సభా స్థలాన్ని, ఏర్పాట్లను బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు గౌరు వెంకట్ రెడ్డి, డోన్ ఇన్చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి, అధికార ప్రతినిధి నాగేశ్వరరావు యాదవ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో వైసిపి పతనం మొదలైందని అన్నారు. కార్యక్రమంలో మురళీకృష్ణ గౌడ్, బట్టు సత్యం, మల్లికార్జున, రామ్మోహన్, చల్లా అనుదీప్ పాల్గొన్నారు.



సభా స్థలంలో టిడిపి నేతలు

మామిడి విషతుల్యం

- కార్బైడ్‌తో పండ్లను మాగిస్తున్న వ్యాపారులు
- అనారోగ్యం పాలవుతున్న ప్రజలు

ప్రజాశక్తి - బనగానపల్లె

పండ్లలో రారాజు మామిడి. అయితే మామిడి పండ్లను కార్బైడ్‌తో మాగించి వ్యాపారులు విషతుల్యం చేస్తున్నారు. బనగానపల్లె ప్రాంతంలో నవాబుల కాలం నుండి బంగినపల్లి మామిడి పండ్లు ఎంతో ప్రసిద్ధి. మండలంలోని దద్దనాల ప్రాజెక్టు నుండి ఇల్లూరు కొత్తపేట వరకు జుర్రేరు వాగు వెంట నవాబుల కాలంలో మామిడి తోటలు విస్తారంగా ఉండేవి. రానురాను మామిడి తోటలను తొలగించి రైతులు పంట పొలాలుగా తయారు చేశారు. ప్రపంచంలోనే బంగినపల్లి మామిడిపండు ఎంతో ప్రసిద్ధి. మామిడిపండ్లలో కౌసర్ బాగ్ బేనిషన్ ఎంతో ప్రసిద్ధిగాంచింది. ఇలాంటి మామిడి పండ్లును పక్వానికి రాకముందే కాల్షియం కార్బైడ్ రసాయన మందులతో మాగించి వ్యాపారులు విసతుల్యం చేస్తున్నారు.

వేసవి కాలం ప్రారంభం కావడంతో మార్కెట్‌లోకి మామిడి పండ్లు వస్తున్నాయి. అయితే మామిడి పండ్లు పక్వానికి రాకముందే, గాలికి రాలిన కాయలను వ్యాపారులు ప్రమాదకరమైన క్యాల్షియం కార్బైడ్‌తో మాగించి మార్కెట్లో అమ్ముతున్నారు. ఆరోగ్యానికి హాని కలిగించే కాల్షియం కార్బైడ్‌ను ప్రభుత్వం 2012లో నిషేధించింది. అయితే వ్యాపారులు గాలికి రాలిన మామిడికాయలను, పక్వానికి రాని కాయలను తెంచి కాల్షియం కార్బైట్ వేసి మాగించి అమ్ముతున్నారు. ఈ మామిడి పండ్లను తిని ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. క్యాల్షియం కార్బైట్‌తో మాగించిన మామిడి పండ్లను తింటే క్యాన్సర్, అల్సర్, మూత్రపిండ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని డాక్టర్లు చెబుతున్నారు. అలాంటి ప్రమాదకరమైన కాల్షియం కార్బైట్‌తో పండ్లను మాగించి వ్యాపారులు యదేచ్ఛగా అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. బనగాన పల్లెలో తోపుడుబండ్లపై, షాపుల్లో మామిడి పండ్లను రాశులుగా పోసి అమ్ముతున్నారు. పండ్లు పక్వానికి వచ్చినప్పుడు సహజ సిద్ధంగా వాటి నుంచి ఉత్పత్తి అయ్యే ఇతిలిన్ ఎంతో మాగుతాయి. వాటిని తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఎన్నో విటమిన్స్ ఉన్న మామిడి పండ్లను కాల్షియం కార్బైట్‌తో మాగించి వ్యాపారులు విషతుల్యం చేస్తున్నారు. కార్బైడ్ వేసి మాగించిన పండ్లను అమ్మకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



కార్బైడ్‌తో మాగించిన పండ్లు ఆరోగ్యానికి హానికరం

కాల్షియం కార్బైడ్‌తో మాగించిన మామిడి పండ్లు ఆరోగ్యానికి హానికరం. క్యాన్సర్, అల్సర్, కాలేయం, మూత్రపిండ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. కార్బైడ్ ద్వారా వెలువడే ఎసిటిలీన్ వాయువు నాడి వ్యవస్థ మీద ప్రభావం చూపుతుంది.

- డాక్టర్ శివ శంకరుడు, టంగుటూరు పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్.



రంజాన్ వేళలు
గురువారం
ఇఫ్తార్ : 6 : 37
శుక్రవారం
సహెరి : 4 : 40

కార్పొరేట్లకు తొత్తుగా కేంద్రం

- ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం
- ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల

కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవసాయాన్ని కార్పొరేట్ పరం చేసే విధానాలను అవలంభిస్తుందని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ఆల్ ఇండియా కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నంద్యాల జిల్లా కేంద్రంలో ఎపి రైతు సంఘం కార్యాలయం వద్ద రైతు సంఘం జెండాను ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో రైతు సంఘం నాయకులు పాల్గొంటూ రైతు సంఘాలను ఏర్పాటు చేసి, రైతాంగ సమస్యలపై ఆనాడే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర ఆల్ ఇండియా కిసాన్ సభకు ఉందని తెలిపారు. నేడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై రైతాంగం పెద్ద ఎత్తున పోరాటం చేయాలన్నారు. ఎరువుల ధరలు, విత్తనాలు ధరలు పెరిగి, గిట్టుబాటు ధర లేక రైతు ఈ ప్రభుత్వ విధానాలతో చితికిపోతున్నాడని, దీనికి పోరాటమే సరైన మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.రమేష్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభాకర్ రెడ్డి

అగ్రవర్ణ పేదలకు అండగా ఇబిసి నేస్తం

- 14,794 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 22.19 కోట్లు జమ - జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతోపాటు ఇతర ఒసి సామాజిక వర్గాలకు చెందిన అర్హులైన పేద మహిళలకు వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ తెలిపారు. బుధవారం ప్రకాశం జిల్లా మార్కాపురం నుంచి 'వైయస్సార్ ఈబీసీ నేస్తం' పథకం కింద 45-60 సంవత్సరాల మధ్య వయసున్న అర్హులైన అగ్రవర్ణాలకు చెందిన అక్క చెల్లెమ్మలకు రెండవ విడత ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. నంద్యాల కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వైయస్సార్ ఈబీసీ నేస్తం వర్చువల్ కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి.నాగిరెడ్డి, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్, బీసీ కార్పొరేషన్ ఏఈఓ జాకీర్ హుస్సేన్ హాజరై వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈబిసి నేస్తం పథకం కింద జిల్లాలో 14,794 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 22.19 కోట్లు జమ చేశామని తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టర్, మార్క్‌ఫెడ్ చైర్మన్, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ తదితరుల చేతుల మీదుగా మహిళలకు చెక్కును అందజేశారు.





మాట్లాడుతున్న కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి

నియోజకవర్గ అభివృద్ధి గంగుల కుటుంబంతోనే : వైసిపి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధి గంగుల కుటుంబ హయాంలోనే జరిగిందని వైసిపి పట్టణ కన్వీనర్, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అబద్ధాన్ని పదేపదే చెప్పి అదే నిజమని ప్రజలు నమ్మే విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. ఆళ్లగడ్డ తాలూకాలో చాలా సంవత్సరాలు మీ కుటుంబమే అధికారంలో ఉందని, ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆళ్లగడ్డ పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆళ్లగడ్డ తాలూకా అభివృద్ధికి వంద కోట్లు నిధులు మంజూరు చేశారని, అందులో మున్సిపాలిటీ అభివృద్ధికే రూ.56 కోట్లు ఇచ్చారన్నారు. అందుకు సంబంధించి ప్రతిపాదనలన్నీ పూర్తయ్యాయని, నివేదిక ప్రభుత్వానికి పంపామన్నారు. అక్కడి నుండి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే పనులకు టెండర్లను పిలుస్తారన్నారు. ఆసుపత్రి బయట ఉన్న దుకాణాలకు సంబంధించి వైసిపి నాయకులు 3 వేల రూపాయలు వసూలు చేసుకొని జేబుల్లో వేసుకున్నారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆరోపించారని, అది నిజమని నిరూపించాలన్నారు. 100 కోట్ల రూపాయల నిధులు కలెక్టర్ ద్వారానే మంజూరు చేయించుకోవచ్చని మీరు చెప్పారని, అది ఏ విధంగా తెచ్చుకోవాలో చెబితే మంజూరు చేయించుకుంటామని అన్నారు. కాంట్రాక్టు కమీషన్లకు కక్కుర్తి పడే వారు ఎవరో అందరికీ తెలుసన్నారు. అభివృద్ధికి సలహాలు ఇస్తే స్వీకరిస్తామని హితవు పలికారు. ఆళ్లగడ్డ తాలూకాలో గండ్లేరు, వక్కిలేరు బ్రిడ్జిలు, కార్యాలయాలకు నూతన భవనాలు గంగుల కుటుంబంలోనే జరిగాయని, రానున్న రోజుల్లో వందకు వంద శాతం అభివృద్ధి ఎమ్మెల్యే హయాంలోనే సాధ్యమవుతుందని అన్నారు. సమావేశంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి, డాక్టర్ శీలం సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహానంది ఎస్ఐ బదిలీ..?

ప్రజాశక్తి - మహానంది

మహానంది మండల ఎస్ఐ సిసి నాగార్జున రెడ్డిని విఆర్‌కు బదిలీ చేసినట్లు సమాచారం. ఈయన స్థానంలో మద్దికెర ఎస్ఐ జి.నాగేంద్ర ప్రసాద్‌ను నియమించినట్లు తెలిసింది. ప్రస్తుత ఎస్సై నాగార్జున రెడ్డిని మండల అధికార పార్టీ నాయకుల ఒత్తిడి కారణంగానే ఉన్నతాధికారులు బదిలీ చేస్తున్నట్లు సమాచారం.

14 నుండి సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార భేరి

ప్రజాశక్తి - నంద్యాల

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న దుష్ట పాలనపై, ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ, సిపిఎం రాష్ట్ర సమితిల పిలుపు మేరకు ఈ నెల 14 నుండి పాదయాత్ర ద్వారా గడప గడపకు తిరిగి ప్రజలను చైతన్యవంతం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహ, సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏ సుబ్బరాయుడు, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ తెలిపారు. బుధవారం నంద్యాల సిపిఐ కార్యాలయంలో సిపిఐ సిపిఎం పట్టణ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్విస్ బ్యాంకులలో దాచిన నల్లధనాన్ని వెలికి తీసి పేదలకు పంచుతానని మాట నిలబెట్టుకోలేదన్నారు. లాభాల బాటలో నడుస్తున్న ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్ వారికి ధారాదత్తం చేస్తున్నారని, వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. నంద్యాల పట్టణంలో కుందూ నది చామకాలవ వద్ద నిలిచిపోయిన వరద రక్షణ గోడను త్వరగా నిర్మించాలని, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఏర్పాటు చేయాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, మంచినీటి సమస్యలు తీర్చాలని, పట్టణ శివారు ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించాలని 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర ద్వారా ప్రతి ఇంటి గడపకు కరపత్రం ద్వారా కలిసి కేంద్ర ప్రభుత్వ విధానాలను వివరిస్తామని తెలిపారు. ఈ ప్రచార భేరికి పట్టణ ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. **ఆత్మకూరు :** కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 14 నుండి 30 వరకు గ్రామ, పట్టణాల్లో విస్తత ప్రచారం నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావు తెలిపారు. నందికొట్కూరులోని సిపిఎం కార్యాలయంలో మండల కమిటీ సభ్యుడు పకీర్ సాహెబ్ అధ్యక్షతన సిపిఎం, ప్రజాసంఘాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నందికొట్కూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా, మిడుతూరు మండలాల్లో విస్తతంగా జీపు జాతా నిర్వహించాలని, గ్రామ, పట్టణాల్లో సభలు, సమావేశాలు జరపాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు భాస్కర్ రెడ్డి, ఓబులేసు, ఉస్మాన్ భాష, రంగమ్మ, ఈశ్వరమ్మ, హుస్సేనమ్మ, జయ, నరసింహులు, ఏసన్న, బాలకృష్ణ, నాగన్న, ఎస్ఎఫ్ఐ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం, సిపిఐ నాయకులు

చీకట్లో వైద్య సేవలు

- శెట్టివీడు ఆరోగ్య ఉప కేంద్రానికి విద్యుత్ కనెక్షన్ మరిచిన అధికారులు



ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని శెట్టివీడు గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మించి దాదాపు తొమ్మిది సంవత్సరాలు అవుతుంది. ఆరోగ్య ఉప కేంద్ర భవనానికి ఇప్పటికీ విద్యుత్ సౌకర్యాన్ని కల్పించలేదు. విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో వైద్యులు చీకట్లో సేవలు అందిస్తున్న పరిస్థితి నెలొంది. వివరాలు.. శెట్టివీడు గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం 2014లో రూ.7.50 లక్షలతో నిర్మించారు. కానీ ఉపకేంద్రానికి సంబంధించిన అధికారులు అనుమతి పత్రం ఇవ్వక పోవడంతో విద్యుత్ సౌకర్యం లేకుండా పోయింది. ఉపకేంద్రం నిర్మించినప్పటి నుండి సమీపంలోని ఓ ఇంటి నుండి విద్యుత్ వినియోగించుకుంటూ ఉండేవారు. ప్రస్తుతం ఆ ఇంటి వారు విద్యుత్ కనెక్షన్ తొలగించడంతో వైద్య సిబ్బంది సెల్‌పోన్ల లైట్లతో వైద్య పరీక్షలు నిర్వహించాల్సి వస్తోంది. విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో కంప్యూటర్‌లో అన్‌లైన్ చేయాలన్న సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. విలువైన మందులు భద్రపరిచే ఫ్రిజ్ కూడా నిరూపయోగంగా మారింది. దీంతో పాటు నీటి సౌకర్యం లేకపోవడంతో రోగులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఆరోగ్య ఉపకేంద్రంలో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



సెల్‌పోన్ లైట్‌లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపం

- నిర్వాహకులపై జిల్లా అబ్జర్వర్ ఆగ్రహం

ప్రజాశక్తి - పగిడ్యాల

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతలేక పోవడంతో నిర్వాహకులపై జిల్లా అబ్జర్వర్ విజయకుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని నాడు-నేడు, జగనన్న కాలనీలను, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె తనిఖీ చెశారు. ముందుగా మండలంలోని నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాల, లక్ష్మాపురం ఎంపియుపి పాఠశాల, ప్రాతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఘణపురం గ్రామాల్లో నాడు-నేడు పనులు, జగనన్న కాలనీలను, మధ్యాహ్న బోజన పథకాన్ని పరిశీలించారు. జగనన్న కాలనీలలో పూర్తి చేసిన ఇండ్లకు ఎంత మంజూరైనవి, ఇంటికి ఎంత ఖర్చు వచ్చిందని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాడు-నేడు పనులను పరిశీలించారు. ప్రాతకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచి లేదని, నాణ్యత లేదని మండిపడ్డారు. విద్యార్థుల హాజరు శాతానికి, వండిన భోజనానికి వత్యాసం కనిపించడంతో అసహనం వ్యక్తం చేశారు. నిర్వాహకులకు నోటీసులు జారీ చేయాలని త్రిసభ్య కమిటీ సభ్యులను ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటరమణ. ఎంఇఒ సుభాన్, హౌసింగ్ ఎఇ జ్యోతి, అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా అబ్జర్వర్ విజయ కుమారి

ప్రమోషన్లను క్రమబద్ధీకరించండి : ఎస్‌టియు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఉపాధ్యాయుల ప్రమోషన్లను క్రమబద్ధీకరించాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు అజాం బేగ్, రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నంద్యాలలోని ఎస్టీయు కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకులు సమావేశంలో వారు మాట్లాడారు. కోర్టు కేసులను పరిష్కరించి ఫిబ్రవరిలో ఇచ్చిన ప్రమోషన్లను క్రమబద్ధీకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మాజీ నాయకులు శివశంకర్, సీనియర్ నాయకులు సుబ్బారాయుడు, రామిరెడ్డి, శ్రీనివాసరావు, యల్.సుబ్బయ్య, రంగస్వామి, దేవేంద్రరెడ్డి, నాగేశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు రిమాండ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాలలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కుమ్మరి శివయ్య సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేసినందుకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కుమ్మరి శివయ్య తన కూతురు మంచి స్థానంలో మంచి ప్యాకేజీతో ఉద్యోగం చేస్తుందని, మంచి కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని స్నేహితులతో, బంధువులతో నమ్మబలికి మోసం చేసినట్లు పత్రికలలో వచ్చిన కథనాలపై జిల్లా ఎస్పీ సమగ్ర విచారణ జరిపించారు. కుమ్మరి సాయి నిరంజన్ ఫిర్యాదు మేరకు నంద్యాల తాలూకా పిఎస్‌లో కానిస్టేబుల్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపామని తెలిపారు.

పాఠశాలలో ప్రతి విషయం జాగ్రత్త

- రాష్ట్ర అబ్జర్వర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - పగిడ్యాల

పాఠశాలల్లో ప్రతి విషయాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని రాష్ట్ర అబ్జర్వర్ శ్రీనివాసరావు ఎంఇఒ సుభాన్, ఎపిఎం శ్రీనివాసులు, ఎఇ వెంకటేశ్వర్లకు సూచించారు. బుధవారం పగిడ్యాలలోని మోడల్ స్కూల్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలో జగన్న విద్య కానుక కింద మంజూరైన బ్యాగులు, పుస్తకాలను, ఇతర స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేశామన్నారు. అనంతరం పాఠశాల గదులను, రికార్డులను పరిశీలించారు. ఎఎంఒ లలిత, ఎఎంఒ యూనుస్‌భాష తదితరులు పాల్గొన్నారు.



మోడల్ స్కూల్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న రాష్ట్ర అబ్జర్వర్

పోరాట యోధులు మాకినేని బసవ పున్నయ్య, సబ్దర్ హస్మి



ఆత్మకూరు: నివాళులర్పిస్తున్న నాయకులు



నంద్యాల : నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఆత్మకూరు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న పోరాట యోధులు మాకినేని బసవపునయ్య, కళ కళ కోసం కాదు ప్రజల కోసమని నినదించిన ప్రజా కళాకారుడు, 35 ఏళ్ల వయసులో అమరుడైన ఎర్రజెండా ముద్దుబిడ్డ సప్దర్ హస్మి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.యేసు రత్నం, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు కెజె.చంద్రశేఖర్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని డాక్టర్ ఏ.ధనుంజయ మీటింగ్ హాల్‌లో సప్దర్ హస్మీ 69వ జయంతి, మాకినేని బసవపున్నయ్య 31వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు నాయకులు వి.యేసు రత్నం, పిఎన్ఎం సీనియర్ కళాకారులు కెజె.చంద్రశేఖర్, డాల్ వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, భారతదేశ తొలితరం కమ్యూనిస్టు ఉద్యమ నేత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు గొప్ప మార్క్సిస్టు సిద్ధాంత నేత బసవ పున్నయ్య అన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి జీవితాంతం పీడిత ప్రజల విముక్తి కోసం అవిశ్రాంతంగా పోరాడారని తెలిపారు. నేటితరం పోరాటాలకు బసవపున్నయ్య, సప్దర్ హస్మిల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నరసింహ నాయక్, మండల నాయకులు పి.సుధాకర్, మాభాష, పట్టణ నాయకులు ఎన్.స్వాములు, డి రామ్ నాయక్, ఏ.సురేంద్ర, షేక్ ఇస్మాయిల్, గణపతి తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల** : స్థానిక సిపిఎం కార్యాలయంలో సబ్దర్ హస్మి జయంతి సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు మద్దులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్మి వీధి నాటికలు, పాటలు, కళారూపాల ద్వారా ప్రజలలో నిత్యం చైతన్యం తీసుకొచ్చేవారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు బంగారయ్య, వీర సేన, వెంకట లింగం తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు** : మండలంలోని తుమ్మలూరు గ్రామంలో సప్దర్ హస్మి 69వ జయంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారులు డాల్ వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు రణధీర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఏసేపు శేషు, ప్రభుదాసు, ఏసన్న, నాగన్న తదితరులు పాల్గొన్నారు.



పాములపాడు : నివాళులర్పిస్తున్న నాయకులు



సజ్జలను కలిసిన జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి

సజ్జలను కలిసిన జడ్పిటిసి

ప్రజాశక్తి - అవుకు

దివంగత ఎమ్మెల్సీ చల్లా భగీరథ రెడ్డి సతీమణి, అవుకు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి బుధవారం అమరావతిలోని క్యాంప్ ఆఫీసులో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డికి కలిశారు. నియోజకవర్గంలోని పార్టీ కార్యకలాపాలపై చర్చించినట్లు ఆమె తెలిపారు. అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు సజ్జల భార్గవరెడ్డి రెడ్డిని కూడా కలిశారు. కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు చల్లా విక్రాంత్‌రెడ్డి, చల్లా చైతన్య రెడ్డి, చల్లా చరణ్ రెడ్డిలు పాల్గొన్నారు.

ఉపాధి పని ప్రదేశంలో నీడను కల్పించాలి

- డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబ శివరావు

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో నీడ వసతిని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోవెలకుంట్ల క్లస్టర్ డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబ శివరావు తెలిపారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ సుబ్బరాజుతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. లేబర్ మొబిలైజేషన్, అమృత్ సరోవర్ పనులపై ప్రత్యేక శ్రద్ధ, జిజిఐ కార్యక్రమాలు, ఎన్ఎస్ సాఫ్ట్ వేర్ సమస్యలు-వాటి పరిష్కారములు, హౌసింగ్ మానిటరింగ్, గత సంవత్సరం చేపట్టిన ప్లాంటేషన్ కార్యక్రమాలు, ప్రతి శుక్రవారం రోజ్ గార్ దివాస్ నిర్వహించుట, ఉపాధి హామీ వేతన దారులకు పని ప్రదేశంలో నీడను కల్పించడం, ఎన్-ఎంఎంఎంఎస్, ఇ-ఎంఎంఎస్ సమస్యలు వాటిపై చర్చించారు. కార్యక్రమంలో ఏపీవో గంగన్న, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ రాజ బాబు, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి తెలిపారు. బుధవారం నంద్యాల మండలం కానాల గ్రామంలో 90వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు తిరుగుతూ ఎమ్మెల్యే కరపత్రాలను అందజేశారు. సమస్యలను తెలుసుకొని వాటిని అక్కడే ఉన్న అధికారులతో పరిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ శేఖర్ రెడ్డి జగదీష్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, పిఎసిఎస్ సర్పంచ్ పిడి హమీద్, ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, జుమ్మిద్దీన్, ఎంపిటిసి-1 ఎంపిటిసి-2 సిరిగిరి రంగారావు, బొజ్జ అంజి, విశ్వనాథ్, నాయకులు ఆలూరయ్య, వెంకటరామిరెడ్డి, నారాయణరెడ్డి, ప్రసాదు, ముక్కు తిరుపతిరెడ్డి, ఫరూక్, హుసేని పీడి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. **చాగలమర్రి** : అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. మండలంలోని మద్దూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి నాలుగేళ్ల పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలను ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి వీరభద్రుడు, వైసిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, ఎంపిటిసీలు బేబమ్మ, పత్తి నారాయణ, నరసింహులు, వైసిపి నాయకులు సాల్మన్, గణేష్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వెంకటరమణ, శ్రీనివాసరెడ్డి, సుబ్బరాయుడు, షరీఫ్, ఓబులేసు, శేషురెడ్డి, తహశీల్దార్ విజయ కుమార్, ఎంపిడిఓ భాగ్యలక్ష్మి, ఏఓ రంగనేతాజి, ఏఈలు జగయ్య, షఫివుల్లా, ఏపిఓ నిర్మల, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ, పంచాయితీ కార్యదర్శి స్వర్ణకుమార్, వీఆర్ఓ వెంకటరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహానంది క్షేత్రంలో బ్యాగు చోరీ

- సిసి పుటేజీలో రికార్డు అయిన దృశ్యం

ప్రజాశక్తి - మహానంది

మహానంది క్షేత్రంలో బుధవారం ఉదయం భద్రత లోపం కారణంగా దర్జాగా భక్తుల బ్యాగు చోరీ జరిగింది. కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు మహానంది క్షేత్రానికి వచ్చారు. ఆలయంలోకి ప్రవేశించే ముందు భక్తులు సాధారణంగా తమ దగ్గరున్న సెల్‌ఫోన్, బ్యాగులు, విలువైన వస్తువుల లాకర్లలో భద్రపరిచి రసీదు పొందుతారు. అయితే ఒక భక్త బృందం తమ దగ్గర ఉన్న సెల్ ఫోన్ లాకర్లో భద్రపరిచి రసీదు పొంది ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించారు. అనంతరం రసీదును తమ వెంట తెచ్చుకున్న ఓ చిన్న బ్యాగులో ఉంచి కోనేరులో స్నానం చేయడానికి వెళ్లారు. అదే అదునుగా భావించిన ఒక దొంగ బ్యాగు తస్కరించి అందులో ఏమున్నాయో పరిశీలించాడు. సెల్ ఫోన్లు సంబంధించిన రసీదు ఉండడంతో అది తీసుకొని సెల్‌ఫోన్ భద్రపరిచిన గది వద్దకు వెళ్లి అక్కడ రసీదు ఇచ్చి సెల్‌ఫోన్లు కూడా తీసుకెళ్లిపోయాడు. భక్తులు కోనేటిలో స్నానం ఆచరించి బ్యాగ్ కనపడకపోవడంతో చోరీ అయినట్లు గ్రహించారు. వెంటనే సెల్‌ఫోన్ భద్రపరచిన స్టాండ్ వద్దకు వచ్చి ఆరా తీశారు. సెల్‌ఫోన్లు రసీదు ఇచ్చి తీసుకెళ్లినట్లు చూపారు. బాధిత భక్తుల బ్యాగ్‌లో రూ. 11 వేలు నగదు ఉన్నట్లు సమాచారం. ఆలయ సిసి కెమెరాలు ఎన్ని ఉన్నా ప్రయోజనం శూన్యం. భద్రత కారణాల దృష్ట్యా గతంలో హోంగార్డులను షిఫ్ట్ పద్ధతిలో ఇద్దరు చొప్పున నియమించేవారు. కానీ ఆ పద్ధతి పోయి ఒక్కరితో సరిపెట్టుకుంటున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. హోంగార్డుల జీతాలు చెల్లించడానికి దేవస్థానం అధికారులు నిరాకరించడంతో సంఖ్య నాలుగు నుండి ఒకటికి పడిపోయింది. అధికారుల వింత ధోరణితో తరచూ ఇలాంటివి చోటు చేసుకుంటున్నాయని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. సిసి పుటేజిని పరిశీలిస్తే దొంగ దర్జాగా తమ సొత్తు చోరీ చేసి తీసుకెళ్తున్నట్లు రికార్డు కావడం చూసి భక్తులు హతాశు లయ్యారు. భక్తుల నుండి వచ్చే ఆదాయం కోసం మాత్రమే కాకుండా భక్తుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా భద్రత కావాల్సిన తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కనువిందు చేస్తున్న నల్లమల అందాలు

- అకాల వర్షాలకు చిగురించిన చెట్లు - పచ్చదనంతో ప్రయాణికులను ఆకట్టుకుంటున్న అటవీమార్గం

ప్రజాశక్తి - రుద్రవరం

ప్రకృతి రమణీయతకు పేరుగాంచినవి నల్లమల అడవులు. మండు వేసవిలో సైతం పచ్చదనంతో అడవి అందాలు కనువిందు చేస్తున్నాయి. మండల కేంద్రం రుద్రవరంకు 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్లమల అడవుల్లో వన్యప్రాణులు, పక్షులు సంచరిస్తూ ప్రకృతి ప్రేమికులను సైతం మైమరిపిస్తున్నాయి. సాధారణంగా వేసవిలో చెట్లు ఎండిపోయి వేడిగాలులు వీస్తాయి. కానీ ఏప్రిల్ మాసంలో కురిసిన అకాల వర్షాలకు నల్లమల అడవుల్లో చెట్లు చిగురించి పచ్చదనంతో కనువిందు చేస్తున్నాయి. చల్లని నీడ, గాలితో ఈ ప్రాంత వాసులకు ఉపశమనం కలిగిస్తున్నాయి. నల్లమల అడవులో గండ్లేరు రిజర్వాయర్‌లో నీరు పుష్కలంగా ఉండడంతో ఆ ప్రాంతం పర్యాటకులను ఆకట్టుకుంటోంది. పక్షుల కిలకిల రావాలతో, జంతువుల అరుపులు, నెమళ్ల నాట్యాలతో చూడముచ్చటగొలుపుతున్నాయి. మనసుకు ఉల్లాస్థానిస్తున్న నల్లమల అడవుల అందాన్ని తనివితీరా చూడాల్సిందేనని ప్రకృతి ప్రేమికులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.



పచ్చగా మారిన నల్లమల అడవి

'యువగళం'ను విజయవంతం చేయండి

- టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నేడు నంద్యాల జిల్లాలోకి ప్రవేశించనున్న తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి కోరారు. బుధవారం నంద్యాలలోని సాయి దీత్య హెూడా షో రూమ్ పక్కన ఉన్న మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర గురువారం ప్యాపిలి మండలంలోకి ప్రవేశస్తుందని చెప్పారు. యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలు విన్నవించుకోవాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో యువత అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన సిఎం జగన్మోహన్ రెడ్డి యువతను విస్మరించారన్నారు. రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతుందని అన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో సిఎం విఫలమయ్యారన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా సమస్యలు తెలుసుకొని రాబోయే ఎన్నికల్లో యువత కోసం ప్రత్యేక మేనిఫెస్టో పెట్టబోతున్నట్లు తెలిపారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్లు శివశంకర్ యాదవ్, కృపాకర్, నాయకులు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భూమా జగత్ విక్యాత్ రెడ్డి

'మిషన్ వాత్సల్య'కు గడువు పొడిగించాలి

ప్రజాశక్తి - బనగానపల్లె

మిషన్ వాత్సల్య పథకంకు నెల రోజులు గడువు పొడిగించాలని ఏఐటియుసి నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డి శివ బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకానికి సంబంధించిన వివరాలన్నీ సేకరించి అప్లై చేయించడానికి ఒక నెల సమయం కావాలన్నారు. ఈ నెల 15వ తేదీకి అప్లై చేయించడం కష్టతరంగా ఉంటుందని, సంబంధిత అధికారులు పై సమస్యలను పునరాలోచించి నెల రోజులు పొడిగించి అర్హులైన అనాథ పిల్లలకు సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సుబ్బయ్య పాల్గొన్నారు. **చాగలమర్రి :** మిషన్ వాత్సల్య పథకంకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించాలని ఏఐటీయూసీ అనుబంధ సంస్థ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చంద్రకళ సంబంధిత అధికారులను కోరారు.

జగనన్న ప్రభుత్వంపై ప్రజలు సంతృప్తి : వైసిపి

ప్రజాశక్తి - చాగలమర్రి

ఏ ఇంటికి వెళ్లినా జగనన్న ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తితో ఉన్నారని గొడిగనూరు సీనియర్ వైసిపి నాయకులు, ఎంపిటిసి పత్తి నారాయణ అన్నారు. బుధవారం మండలంలోని గొడిగనూరు గ్రామంలో పత్తి నారాయణ, సర్పంచి చీపాటి సంజీవ రాయుడుల ఆధ్వర్యంలో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నాన్న బాల సంజీవ, వాలంటీర్లు, సచివాలయ కోఆర్డినేటర్లు, సమన్వయకర్తలు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డ పట్టణంలోని 14వ వార్డు పాతూరు వీధిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రజలకు వివరించారు. నాయకులు ప్రతాపరెడ్డి, భాస్కర్ రెడ్డి, చక్రపాణి రెడ్డి, మౌలాలి తదితరులు పాల్గొన్నారు. **శిరివెళ్ల :** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన పట్ల ప్రజల్లో నమ్మకం రెట్టింపు అయ్యిందని బోయలకుంట్ల గ్రామ సర్పంచ్ జింకల నాగన్న అన్నారు. బోయలకుంట్ల గ్రామంలో జగనన్నే మా నమ్మకం, మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. **ఆత్మకూర్ :** ఆత్మకూరు పట్టణంలోని పలు వార్డులలో 'నువ్వే మా నమ్మకం జగనన్న' కార్యక్రమం ముమ్మరంగా కొనసాగింది. 16వ వార్డులో కౌన్సిలర్ విజయ్ చౌదరి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎలా ఉన్నాయన్న విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారి అనుమతితో స్టిక్కర్లను ఇంటి గోడలకు అతికించారు. అలాగే 6, 2వ వార్డులలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ మారుబోతుల విజయ్, వైసిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మీర్, వరాల మాలిక్, చేపల రఫీ, తాబేష్, అహ్మద్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.



చాగలమర్రి : ప్రచారం ఎంపిటిసి పత్తి నారాయణ



శిరివెళ్ల : స్టిక్కర్ అందజేస్తున్న నాయకులు

ఓర్వలేకనే టిడిపి అసత్య ఆరోపణలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాగలమర్రి

వైసిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రజలను పక్కదోవ పట్టించేలా టిడిపి నాయకులు పగటి వేషగాళ్లలా వచ్చి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం చాగలమర్రి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 3వ విడత ఆసరా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మండలంలోని 318 గ్రూపుల మహిళలకు రూ.1.63 కోట్ల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పార్టీలకు, కులమతాలకు అతీతంగా అందజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం సిఎం జగన్ చిత్రపటానికి పొదుపు మహిళలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచి తులసమ్మ, రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ గౌసియాబేగం, రాష్ట్ర మహిళా ఆర్థిక సాధికారిక సంస్థ డైరెక్టరు శ్రీవిద్య, ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, జడ్పీటీసీ లక్ష్మీదేవి, మార్కెట్ యార్డు చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైస్ ఎంపీపీలు రఫి, ఆశీర్వాదమ్మ, వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబులాల్, మండల కన్వీనర్ కుమార్రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, ఎంపిటీసిలు పత్తి నారాయణ, లక్ష్మిరెడ్డి, వెంకటలక్ష్మి, ఫయాజ్, తహసీల్దారు విజయ కుమార్, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, పశుసంవర్ధక సహాయ సంచాలకులు వరప్రసాదు, ఐకేపీ ఏసీ దానం, ఏపీఎం నాగమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, వైసిపి నాయకులు, పొదుపు లక్ష్మి మహిళలు పాల్గొన్నారు.





పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి

సాంబవరం గ్రామాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల రూరల్ : గోస్పాడు మండలం సాంబవరం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సాంబవరం గ్రామంలో సిఎస్ఐ చర్చి కమిటీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎద్దుల బండ లాగుడు పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతన్నలను, యువకులను ఉత్సాహ పరుస్తూ ఎద్దుల బండ లాగుడు పోటీలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, డాక్టర్ జూపల్లే రాకేష్ రెడ్డి, ఎంపిటిసి బోరెడ్డి భారతి, సర్పంచి ఈటే ఐజయ్య బోరెడ్డి గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బోరెడ్డి శంకర్ రెడ్డి, కోడూరు సిద్ధయ్య, ఎంపియుసి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - రుద్రవరం : సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో మధుసూదన రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ఎర్రగుడిదిన్నె సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పనితీరు, వారి హాజరు, కార్యాలయం సంబంధించిన వివిధ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, స్పందన దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. అనంతరం మాచినేని పల్లె గ్రామంలో జగనన్న కాలనీలలో నిర్మాణంలో ఉన్న పక్కా గృహాలను పరిశీలించారు. గృహ నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణాలు జరిగిన వాటికి బిల్లులు అందేలా చూడాలన్నారు. కార్యదర్శి ఓబులేసు, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఇంజనీర్ అసిస్టెంట్ మహేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని శిశువు లభ్యం

ప్రజాశక్తి - బేతంచెర్ల : బేతంచెర్లలోని శేషారెడ్డి ప్రభుత్వ సిహెచ్‌సి ఆస్పత్రి గేటు వద్ద బుధవారం తెల్లవారుజామున ముక్కుపచ్చలారని గుర్తు తెలియని ఆడ శిశువు లభ్యమైంది. శిశువు ఏడుపులు గమనించిన వైద్యశాల సిబ్బంది హక్కున చేర్చుకున్నారు. శిశువును శుభ్రపరచి పాలు పట్టించి సంబంధిత ఐసిడిఎస్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఐసిడిఎస్ సిడిపిఒ ఉమామహేశ్వరమ్మ, సూపర్వైజర్ ప్రవల్లిక ఆసుపత్రి వద్దకు చేరుకుని శిశువు వివరాలు తెలుసుకోవడానికి పోలీసులకు సమాచారం ఇచ్చారు. డాక్టర్ చరణ్ రాజ్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు శిశువును ఐసిడిఎస్ సిడిపిఒకు అప్పగించారు. సిడిపిఒ మాట్లాడుతూ శిశువును కర్నూలులోని బాలల సంరక్షణ కేంద్రానికి అప్పగిస్తామని తెలిపారు.

మానవత సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం


ప్రజాశక్తి - కోయిలకుంట్ల : పట్టణంలోని నాగులకట్ట దగ్గర మానవత సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను కోవెలకుంట్ల కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ సముద్రాల శ్రీనివాసరావు, గ్రామ పంచాయితీ ఉప సర్పంచి జి సూర్య నారాయణ రెడ్డిలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మానవత సంస్థ సభ్యులు మాట్లాడుతూ కోవెలకుంట్ల కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ సముద్రాల శ్రీనివాసరావు బ్యాంక్ తరపున రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారని తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ టి వెంకటేశ్వర రెడ్డి, ప్రెసిడెంట్ జివి సుబ్బారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బి.రామచంద్రరాజు, సెక్రటరీ కె.రామ సుబ్బారెడ్డి, ట్రెజరర్ కెవి మల్లి ఖార్జునరావు, వై.మురళీ మోహన్ రెడ్డి, ఎం.శివశంకర్ రెడ్డి, ఎల్ఐసి రామసుబ్బారెడ్డి, రంగా రెడ్డి, జి.చంద్రశేఖర్ రెడ్డి, కొప్పెర్ల తిమ్మారెడ్డి, జి.వెంకటసుబ్బారెడ్డి, లహరి జ్యువెలర్స్ నాగేశ్వరరావు, జి.సహదేవ రెడ్డి, జి.రామకృష్ణా రెడ్డి, మానవత సభ్యులు పాల్గొన్నారు.



మల్లన్న సన్నిధిలో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను బుధవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషా కెవి, ఉషా చరణ్ దంపతులు దర్శించుకున్నారు. వీరు స్వామి అమ్మవారి దర్శనార్థమై ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగానే ఆలయ అధికారులు, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు, వేద పండితులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ముందుగా స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించుకున్నారు. ఆ తర్వాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.



సాగు భూమి విషయంలో ఘర్షణ

- ఇరు గ్రూపులపై కేసు నమోదు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని ఈర్నపాడు గ్రామానికి చెందిన సాగు భూమి విషయంలో మంగళవారం ఇరు గ్రూపుల వారు ఘర్షణ పడ్డారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ టి.బాబు బుధవారం తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు.. నంద్యాల పట్టణానికి చెందిన సారాభి 1979లో 679/1 సర్వే నెంబరులో 4 ఎకరాల 16 సెంట్లు ఎక్స్ ఆర్మీ కోటాలో తమ బంధువులకు ప్రభుత్వం ఇచ్చింది. ఆ భూమిలో వేరే వారు అనుభవంలో ఉన్నారని ఫిర్యాదు చేసింది. బండి ఆత్మకూరు మండలం ఈర్నపాడు గ్రామానికి చెందిన సోముల వీర నాగిరెడ్డి, సిద్ధం ప్రతాపరెడ్డి, పిట్టం రామకృష్ణారెడ్డి, అంబటి కుమార్ రెడ్డి, పిట్టం ఆనంద్ రెడ్డి, సిద్ధం శివకుమార్ రెడ్డి, సిద్ధం రఘునాథరెడ్డి, సిద్ధం జగన్నాథరెడ్డి, పిట్టం చంద్రమౌళీశ్వర రెడ్డిల పైన కేసు నమోదు చేశారు. సోమల ప్రతాప్ రెడ్డి, వడ్ల మహేశ్వరమ్మలు సర్వే 679/1లో 8 ఎకరాల 75 సెంట్లు తమ భూమి ఉందని, వరి పైరు సాగు చేశామని చెబుతున్నారు. 1985లో ప్రభుత్వం తమకు కేటాయించిన భూమిని నంద్యాల పట్టణానికి చెందిన మాజీ సైనికుడిదని, భూమి మాదంటూ నంద్యాలకు చెందిన సారాభి మంగళవారం ఉదయం పొలం వద్ద గొడవపడ్డారు. ఇరు గ్రూపుల ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అయితే రికార్డు ప్రకారం పట్టాను 1985లోనే ప్రభుత్వం రద్దు చేసి వేరే వారికి బదలాయించినట్లు సమాచారం.